


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 07-09-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 307 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## మళ్ళీ వర్షాకాలం వచ్చే లోగా
# రోడ్లన్ని బాగు చేయాలి

- దేవుడి దయవల్ల వర్షాలు బాగా పడ్డం వల్ల రైతులు సంతోషంగా ఉన్నారు
- రోడ్లను బాగుచేయడానికి ఇప్పటికే చాలావరకూ టెండర్లు పిలిచారు



అమరావతి: రోడ్లు, పోర్టులు, ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం సమీక్ష చేపట్టారు. ఆర్అండ్‌బి, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖలపై సీఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. "అక్టోబరు మాసానికల్లా వర్షాలు తగ్గుముఖం పడతాయి. తర్వాత పనుల కాలం మొదలవుతుంది. ముందుగా రోడ్లను బాగుచేయడంపై దృష్టిపెట్టండి. మళ్లీ వర్షాకాలం వచ్చేలోగా రోడ్లన్నింటినీ బాగుచేయాలి. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్లపై ప్రత్యేక దృష్టిపెట్టాం. గత ప్రభుత్వంలో రోడ్లను పూర్తిగా విడిచిపెట్టారు" అని పేర్కొన్నారు.

"మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఏడాదీ వర్షాలు మంచిగా పడ్డాయి. దేవుడి దయవల్ల వర్షాలు బాగా పడ్డం వల్ల రైతులు సంతోషంగా ఉన్నారు. వర్షాలు పడ్డం వల్ల మరోవైపు రోడ్లు కూడా దెబ్బతిన్నాయి. రోడ్లను బాగుచేయడనికి ఈ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. వనరుల సమీకరణలో అనేక చర్యలు తీసుకుంది. ఒక నిధిని కూడా ఏర్పాటు చేసింది" అని సీఎం జగన్ తెలిపారు. "దురదృష్టవశాత్తూ ఒక్క చంద్రబాబుతోనే కాదు పచ్చమీడియాతో మనం యుద్ధం చేస్తున్నాం. ముఖ్యమంత్రి పీఠంలో చంద్రబాబు లేకపోవడంతో వీరు జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకనే ప్రతి విషయంలో వక్రీకరణలు చేస్తున్నారు. ఇవన్నీ ఉన్నాకూడా, నెగెటివ్ ఉద్దేశంతో ప్రచారం చేసినా.. మనం చేయాల్సిన పనులు చేద్దాం. ఈ ప్రచారాన్ని పాజిటివ్‌గా తీసుకుని అడుగులు ముందుకేద్దాం. మనం బాగా పనిచేసి పనులన్నీ పూర్తిచేస్తే... నెగెటివ్ మీడియా ఎన్నిరాసినా ప్రజలు వాటిని గమనిస్తారు. మనం బాగుచేశాక ప్రజలు ప్రయాణించే రోడ్లే దీనికి సాక్ష్యాలుగా నిలబడతాయి" అన్నారు సీఎం జగన్. రోడ్లను బాగుచేయడానికి ఇప్పటికే చాలావరకూ టెండర్లు పిలిచారు. మిగిలిన చోట్ల కూడా ఎక్కడైనా టెండర్లు పిలవకపోతే వెంటనే టెండర్లు పిలవండి. అక్టోబరులో వర్షాలు ముగియగానే పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోండి. క్షేత్రస్థాయి నుంచి నివేదికలు తెప్పించుకోండి. మరొకసారి నిశితంగా వాటిని పరిశీలించండి. నివేదికలు ఆధారంగా ఫోకస్ పెట్టి వాటిని బాగుచేయండిసంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలిసి కూర్చుని కార్యాచరణచేయాలని సీఎం జగన్ ఆదేశించారు.

ఈ సమావేశంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి ఎం శంకరనారాయణ, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి,

తరువాయి 2లో..

## గీతంలో సైక్రియాటిక్ సొసైటీ 41వ రాష్ట్ర సమావేశాల ముగింపు




విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సైక్రియాటిక్ విభాగం ఆతిద్యంలో జరుగుతున్న ఇండియన్ సైక్రియాటిక్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ శాఖ 41వ వార్షిక సమావేశాలు ముగిశాం. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ముగింపు సభకు హజరై మాట్లాడుతూ జీవితంలో చిన్నపాటి వత్తిడులను సహితం తట్టుకోలేని వారు తొందరపాటు నిర్ణయాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అల్యాటి వారికి కౌన్సిలింగ్ ద్వారా మానసిక ఆరోగ్యం కుదుట పడేవిధంగా నిపుణులు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ( ఎన్.ఎమ్.సి)అస్సెస్ మెంట్ అండ్ రేటింగ్ బోర్డు అధ్యక్షు డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక చింతన దోహద పడుతుందన్నారు.మానసిక నిపుణుడు డాక్టర్ మ్లెహన్ సునీల్ కుమార్ ఆధునిక టెక్నాలజీ, ఇంటర్ నెట్ ప్రభావం మానసిక అంశాలను అన్ని వయస్సుల వారిని ఏ విధంగా ప్రభావితం చేస్తోందో వివరించారు. ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ నాగిరెడ్డి విపరీత మానసిక ప్రవర్తనతో సైకో లా ప్రవర్తించే వారికి చికిత్స చేయడంలో ఎదురయ్యే వైద్య పరమైన, న్యాయ పరమైన సవాళ్ళను వివరించారు. యుకె కు చెందిన డాక్టర్ వివేక్ అగర్వాల్ శరీరంలో యాంటీబాడీలు మానసిక సమస్యలకు ఏ విధంగా దారితీస్తాయ్తో వివరించారు.

కార్యక్రమంలో గీతం ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.వి.రావు, గీతం వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతిపద్మజ, ఇండియన్ సైక్రియాటిక్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజయ్ , గీతం సైక్రియాటిక్ విభాగం అధిపతి డాక్టర్ నూకల శ్రీకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నేషనల్ మెడికల్ కౌన్సిల్ ( ఎన్.ఎమ్.సి)అస్సెస్ మెంట్ అండ్ రేటింగ్ బోర్డు అధ్యక్షు డాక్టర్ గంగాధర్ ను నిర్వాహకులు సన్మానించారు.

## సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి



విజయవాడ: రాష్ట్ర సాంఘిక సంక్షేమ మండలి చైర్మన్‌గా పులి సునీల్ కుమార్ సోమవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేశ్, ఎంపీలు అవినాష్ రెడ్డి, నందిగం సురేష్, డిప్యూటీ సీఎం అంజాద్ భాష, ప్రభుత్వ విప్ వెన్నపూస వేణుగోపాల్ రెడ్డి, చీఫ్ విప్ శ్రీనివాసులు, కడప మేయర్ సురేష్ బాబు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు పాల్గొన్నారు. ఈ

తరువాయి 2లో..

## ఏపీలో కొత్తగా 739 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో కొత్తగా 739 కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా, 14 మంది కరోనా బారిన పడి మృతి చెందారు. గత 24 గంటల్లో వైరస్ నుంచి 1,333 మంది బాధితులు కోలుకోగా.. ఇప్పటివరకు 19,93,589 మంది బాధితులు కోలుకొని డిశ్చార్జి అయ్యారు.

రాష్ట్రంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 13,925కు చేరింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ సోమవారం రోజున హెల్త్ బులెటిన్ విడుదల చేసింది.

## మతాల మధ్య సోము వీర్రాజు చిచ్చు

- బీజేపీ నేతలు మత రాజకీయాలు మానుకోవాలి
- వినాయక చవితి చేసుకోవద్దని మేం చెప్పలేదు
- బీజేపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్



విజయవాడ: బీజేపీ నేతలు మత రాజకీయాలు మానుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ హితవు పలికారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సోము వీర్రాజు మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం ఆదేశాలతో వినాయక చవితి వేడుకలపై నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సోము వీర్రాజు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులమతాలకతీతంగా పాలన చేస్తున్నారన్నారని మంత్రి అన్నారు. బీజేపీ నేతలకు హిందూమతంపై గౌరవం ఉంటే గతంలోనే ప్రశ్నించేవారని, ఆలయాలను కూల్చిన టీడీపీని బీజేపీ ఏనాడూ ప్రశ్నించలేదని మంత్రి వెల్లంపల్లి ధ్వజమెత్తారు. "వినాయక చవితి చేసుకోవద్దని మేం చెప్పలేదు. దీనిపై బీజేపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మతం ముసుగులో రాజకీయాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వంపై మతం పేరుతో బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారు. కుల,మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్స్ మేరకే గణేశ్ ఉత్సవాలపై నిర్ణయం తీసుకున్నాం. కేంద్ర ప్రభుత్వమే కోవిడ్ గైడ్‌లైన్స్ ఇచ్చింది.

గైడ్‌లైన్స్ మార్చమని కేంద్రాన్ని అడగండి. కుల,మతాల రాజకీయాలు చేసే ప్రభుత్వం మాది కాదు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పండుగ చేసుకోమని చెప్పాం. దయ చేసి ప్రజలను రెచ్చగొట్టొదు. వినాయక చవితి అందరి పండుగ పెద్ద విగ్రహాలు, ఊరేగింపులు పెట్టకూడదని మాత్రమే సూచించాం. మత విద్వేషాలతో లబ్ధి పొందాలని చూడొద్దని" మంత్రి హితవు పలికారు.

## ఎస్ఎస్‌సీ బోర్డు ఉద్యోగినుల ఫిర్యాదులపై మహిళా కమిషన్ విచారణ



విజయవాడ: ఎస్ఎస్‌సీ బోర్డు ఉద్యోగినుల ఫిర్యాదులపై మహిళా కమిషన్ సోమవారం విచారణ చేపట్టింది. ఎస్ఎస్‌సీ బోర్డులో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు తమపై జరుగుతున్న వేధింపులపై కొద్దిరోజుల క్రితం మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. తాజాగా మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ మాట్లాడారు.

ఎస్ఎస్‌సీ బోర్డులో ఉద్యోగిణులు వేధింపులపై వచ్చిన ఫిర్యాదులపై ఆరోపణల

తరువాయి 2లో..






## 'స్పందన' లో వచ్చిన పిటిషన్లను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం : ప్రజల నుండి వచ్చిన పిటిషన్లను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటిని సంతృప్తికరంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశమందిరంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిద శాఖలకు అందిన పిటిషన్లు ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని సమీక్షించారు. అధికారులు ప్రతి పిటిషన్ ను స్వయంగా పరిశీలించి సదరు సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించాలన్నారు. ప్రొటోకాల్ పాటించాలి: వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించేటప్పుడు అధికారులు విధిగా ప్రొటోకాల్ నిబంధనలు పాటించాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సదరు నిబంధనల ప్రకారం ప్రజా ప్రతినిధులకు తప్పని సరిగా సమాచారం అందించి తగు ఏర్పాట్లు గావించాలన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి పిటిషన్లను స్వీకరించారు. సోమవారం స్పందనలో భాగంగా 346 పిటిషన్లు వచ్చాయని వాటన్నింటిని సంబంధిత అధికారులు పరిశీలించి సత్వర పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు ఎం .వేణుగోపాల రెడ్డి, పి.అరుణ్ బాబు, హౌసింగ్ జెసి కల్పనాకుమారి, డి.ఆర్.ఓ. శ్రీనివామూర్తి పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎనిమిదవ జోన్లో బహిరంగ వేలం నిర్వహణ

విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఎనిమిదవ జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం తేది.23.09.2021న నిర్వహించబడుతుందని జోనల్ కమిషనర్ తెలిపారు. ఎనిమిదవ జోనల్ పరిధిలో 94 వార్డులో గల పురుషోత్తపురం జివిఎంసి వాణిజ్య సముదాయం దుకాణం నంబర్లు -2, 3 (జనరల్ కేటగిరి), 96 వార్డు పెందుర్తి సబ్బవరం రోడ్డులో శ్రీనివాస వాణిజ్య సముదాయం దుకాణం నం. 7 (ఎస్. సి.), 97 వార్డు చిన్నముషిడివాడ డి.ఎస్.ఎస్. (కొత్త) వాణిజ్య సముదాయం దుకాణం నం. 2(ఎస్. సి.) మూడు సంవత్సరంల కాలపరిమితికి గుత్తేదారునకు ఇచ్చుటకు తేది.23.09.2021న ఉదయం 11.00 గంటలకు ఎనిమిదవ జోనల్ కార్యాల యంలో బహిరంగ వేలం నిర్వహించబడుతుందని ఎనిమిదవ జోనల్ కమిషనర్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలియజేసారు. ఆసక్తిగల వ్యక్తులు, సంస్థలు బహిరంగ వేలంలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. సంబంధిత వివరాలకు ఎనిమిదవ జోనల్ కార్యాలయంలోని పర్యవేక్షకులను కార్యాలయ పనిదినంలో సంప్రదించవలసినదిగా జోనల్ కమిషనర్ తెలిపారు.

# ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం...



మర్రిపాలెం : ప్రజల సహకరం తోనే అభివృద్ధి సాధ్యమని జీవీఎంసీ జోన్ -5 మల్లయ్య నాయుడు పెర్కొన్నారు . ఈమేరకు జీవీఎంసీ 53 వ వార్డు పరిధి మురికి వాడల్లో సోమవారం ఆయన విస్తృత పర్యటన చేపట్టారు. శివనగర్, శ్రీ రామ్ నగర్ , నరేంద్ర నగర్ తదితర ప్రాంతల్లో పర్యటించిన ఆయన స్థానిక సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు . ఈమేరకు శ్రీ రామ్ నగర్ లో గెడ్డకు అనుకొని రహదారి నిర్మించాలని స్థానిక ప్రజలు జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్లారు . స్పందించిన ఆయన గెడ్డకు ఇరువైపుల అక్రమణకు గురయ్యాయని సదరు ఆక్రమణలు స్వచందంగా తొలగిస్తే తక్షణం రహదారి నిర్మాణ పనులు చేపడతామని వివరించారు . అదే విదంగా నరేంద్ర నగర్ లో గెడ్డ రక్షణ గోడ నిర్మాణ పనులు త్వరిత గతిన చేపట్టాలని సిబ్బంది సూచించారు . అనంతరం వార్డులో పలువురికి సీజన్ వ్యాధులపై తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు . ఆయన వెంట 53 వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ , వైసీపీ నగర సహయక కార్యదర్శి నజీమ్ అబ్బాస్ , షేక్ బాబ్జి , రామారావు , నబి , శనేటరి ఇనస్పెక్టర్ తో పాటుగా సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు .

# వర్షాల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తం

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు




శ్రీకాకుళం : జిల్లాలో కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ఈ మేరకు సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోమ, మంగళ వారాల్లో వర్షాలు అధికంగా కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. నదులు, కాలువలు, వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తాయని, వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని ఆయన కోరారు. చెరువుల్లో దిగవద్దని ఆయన అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రేయింబవళ్లు పనిచేసే కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, వర్షాలకు సంబంధించిన సమాచారాన్ని 08942 240557 ఫోన్ నంబరు తెలియజేయవచ్చని, సమాచారం తీసుకోవచ్చని ఆయన వివరించారు. మండల కేంద్రాల్లో సైతం కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని మండల తహశీల్దార్లు ను ఆదేశించామని చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

# మట్టి వినాయకులనే వాడాలి : జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్



శ్రీకాకుళం : కాలుష్య నివారణ కు మట్టితో తయారు చేసిన వినాయకులనే వాడాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడడానికి మట్టితో తయారు చేసిన వినాయకుడినే పూజించాలన్నారు. వినాయక విగ్రహాల తయారీ సహజమైన రంగులనే వాడాలని, రసాయనిక రంగులు, ఆయిల్ పెయింట్స్ వాడొద్దొని పేర్కొన్నారు. విగ్రహాల తయారీకి ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఏ దశలోను ప్లాస్టిక్ వాడరాదన్నారు. వినాయకుడి పూజలో వాడిన పూజా సామగ్రి, ఇతర పదార్థాలను తొలగించిన తర్వాతే విగ్రహ నిమజ్జనం చేయాలన్నారు. అంతకు ముందు కాలుష్య నియంత్రణ శాఖ ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడినే పూజిద్దామనే గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్లు సుమిత్ కుమార్, డాక్టర్ ఎ శ్రీనివాసులు, హిమాంశు కౌశిక్, జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి, తదితరులు పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు..




కంచరపాలెం : 11 కేవి విద్యుత్ ఫీడర్ మరమ్మతుల్లో బాగంగా ఉత్తర నియోజక వర్గం పరిధి అబీడ్ నగర్, అక్కయ్యపాలెం మెయిన్ రోడ్ , ఎన్.జి.జి ఓస్ కోలని , షాదీఖాన తదితర ప్రాంతాల్లో 7 వ తేది మంగళవారం ఉదయం 9 నుండి మద్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరపర నిలిపివేస్తున్నట్లు జోన్ -1 ఈ.ఈ జి.సత్యనారయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఈసందర్బంగా ఆయన కోరారు .

# మెడికల్ హెల్త్ మరియు ఐ క్యాంప్ కు విశేష స్పందన



మర్రిపాలెం : జీవీఎంసీ 46 వ వార్డులో ప్రజా భారతీయ ఆరోగ్య సంస్థ మెడికల్ అండ్ హెల్త్ మరియు డిస్టిక్ హెల్త్ మెడికల్ ఆఫీస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత మెడికల్ హెల్త్ మరియు ఐ క్యాంప్ కార్యక్రమానికి విశేష స్పందన లబించింది. కార్యక్రమంలో పాల్గొన్న జీవిఎంసి డిప్యూటి మేయర్ కటుమూరి సతీష్ పరిశీలించారు. అనంతర వైద్య పరిక్షలు నిర్వహించుకున్నారు .విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం అబినందనీయమన్నారు.

కార్యక్రమంలో పాల్గున్న స్థానిక ప్రజలు బీపి , ఘగర్ , మరియు కంటికీ సంబందించిన పరిక్షలు నిర్వహించుకున్నారు . అనంతరం వైద్యులు ఉచితంగా స్పెట్స్ ఐ డ్రాప్స్ అందజేసారు . కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ కుమార్ , డాక్టర్ లావణ్య మెడికల్ క్యాప్ సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 'డయల్ యువర్ కమిషనర్' మరియు 'స్పందన' కార్యక్రమములు నిర్వహించిన అదనపు కమిషనర్ ఎ.వి.రమణి



విశాఖపట్నం : డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంనకు 25 ఫోన్ కాల్స్, స్పందనలో 40 ఫిర్యాదులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనర్ ఎ. వి. రమణి తెలిపారు. సోమవారం ఆమె జివిఎంసి సమావేశ మందిరం నందు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు "స్పందన" కార్యక్రమం నిర్వహించారు. డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో రెండవ జోనుకు 07, మూడవ జోనుకు 03, నాలుగవ జోనుకు 01, అయిదవ జోనుకు 08, ఆరవ జోనుకు 01, ఎనిమిదవ జోనుకు 04, యు.సి.డి. విభాగమునకు 01, మొత్తము 25 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు.

**"స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 40 ఫిర్యాదులు:**

"స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు రెండవ జోనుకు 07, మూడవ జోనుకు 07, నాలుగవ జోనుకు 04, అయిదవ జోనుకు 06, ఆరవ జోనుకు 08, ఎనిమిదవ జోనుకు 05, మెయిన్ ఆఫీసు నకు 03, మొత్తము 40 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమీషనర్ ఉన్నతాధికారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్ యువర్ కమీషనర్, స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు రవి కృష్ణరాజు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి. వాసిదేవ రెడ్డి, ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, డి.సి.(ఆర్) నల్లనయ్య, యు.సి.డి. (పి.డి.) వై. శ్రీనివాస రావు, జె.డి. (అమృత్) విజయ భారతి,



మొదటి పేజీ తరువాయి

## సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి

సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ..."వైఎస్ జగన్ ఆశయాలకు, విజన్‌కు అనుగుణంగా కార్పొరేషన్ ఛైర్మన్లు పనిచేయాలి. అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం చేస్తున్నారు. మంత్రివర్గ కూర్పులోనూ సీఎం జగన్ సామాజిక న్యాయం పాటించారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ సామాజిక న్యాయం పాటించారు. అట్టడుగు వర్గాల ప్రజలు తమ కాళ్ళమీద తాము నిలబడేలా చేస్తున్నారు.

దళితులకు న్యాయం చేసేందుకు దళితుల నుంచే నాయకులను తయారు చేస్తున్నారు. గతంలో పైరవీలు చేసినవారికి, డబ్బులు ఇచ్చిన వారికి పదవులు వచ్చాయి. కానీ జగన్ కష్టపడినవారిని గుర్తించి పదవులు ఇస్తున్నారు. అతి తక్కువ జనాభా ఉన్న కులాలను గుర్తించి వారికి పదవులు ఇస్తూ ఔన్నత్యాన్ని కాపాడుతున్నారు. కొంతమందికి న్యాయం చేయలేకపోయామనేది వాస్తవం. కచ్చితంగా అందరికీ న్యాయం జరుగుతుంది." అని తెలిపారు.

## మళ్ళీ వర్షాకాలం వచ్చే లోగా రోడ్లన్ని బాగు చేయాలి

ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ కె వెంకటరెడ్డి, సీఎస్ ఆదిత్యనాథ్ దాస్, పరిశ్రమలశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వలవెన్, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ఎం ఎం నాయక్, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సీ బోర్డు ఉద్యోగినుల ఫిర్యాదులపై మహిళా కమిషన్ విచారణ

వివరాలతో కూడిన విచారణ నివేదికను త్వరలో అందజేస్తామన్నారు. వెంటనే అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. మహిళా ఉద్యోగులకు తాము ఎప్పుడూ అండగా ఉంటామన్నారు. వివిధ శాఖల ఉద్యోగ బాధ్యతల విషయంలో తాము జోక్యం చేసుకోబోమని కానీ మహిళలపై ఇతర వేధింపుల సంఘటనలను సీరియస్‌గా పరిగణిస్తామని తెలిపారు.

# వాహనాలకు పన్ను చెల్లించకుంటే చర్యలు తప్పవు ..



కంచరపాలెం : రహదారులపై రాకపోకలు సాగిస్తున్న వాహన దారులు తమ వాహన పన్ను చెల్లించకుండా సంచరిస్తే చర్యలు తప్పవని రవాణా శాఖ ఉప కమిషనర్ రాజరత్నం సోమవారం ఒక ప్రకటన ద్వార స్పష్టం చేసారు .

ఈమేరకు సోమవరం నగరంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పన్ను చెల్లించని పది రవాణా వాహనాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు . పన్నులు చెల్లించని వాహనాల పై గత నాలుగు రోజుల నుండి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నమన్నారు . వాస్తవానికీ రవాణా వాహనాలకు సంబందించి జూన్ 30 న కట్టవలసిన పన్ను ఆగస్టు 31 వరకు కోవిడ్ కారణంగా కుదించడం జరిగిందని అన్నారు . రవాణా వాహనాలకు సంబందించి తక్షణం పన్ను చెల్లించి తమకు సహకరించాలని సూచించారు .

# ఫోటోలు, వీడియోలు అప్‌లోడ్ చేయాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు




శ్రీకాకుళం : ఫోటోలు, వీడియోలు అప్ లోడ్ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జలశక్తి అభియాన్ పై ఆయన సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 22వ తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమం నవంబర్ 30 వ తేదితో ముగుస్తుందన్నారు. వాటర్ కన్జర్వేషన్, వాటర్ షెడ్, వాటర్ సోర్సెస్ బాగుచేయడం, మొక్కలు పెంచడం వంటి అంశాలపై సంబంధిత అన్ని శాఖలు జిల్లాలో జలశక్తి అభియాన్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఫోటోలు, వీడియోలు అప్ లోడ్ చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డ్వామా పీడీ హెచ్. కూర్మారావు, ఇరిగేషన్ ఎస్ఈ తిరుమలరావు, మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, పట్టు పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులు అలజంగి విక్టర్ సాల్మన్ రాజు, ఎపిడి రోజా రాణి, ఎపిఎంఐపి పిడి జమదగ్ని, తదితరులు పాల్గొన్నారు.

# జీవిఎంసి కో ఆప్షన్ నెంబర్ ను కలిసిన జిల్లా పద్మశాలి నాయకులు

భీమునిపట్నం : మాజీ మున్సిపల్ చైర్మన్ కొప్పల ప్రభావతి విశాఖపట్నం జీవీఎంసీ కో ఆప్షన్ నెంబర్ గా నామినేట్ అయిన సందర్భంగా విజయనగరం జిల్లా పద్మశాలి నాయకులు తగరపువలస లో గల ఆమె స్వగృహం నందు ఆమెను కలిసారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత పద్మశాలి సంఘం కార్యదర్శి డాక్టర్ వానపల్లి రావు, కోస్తాంధ్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మడం దేవేంద్రనాథ్ , రాష్ట్ర పద్మశాలి సంఘం యువజన కార్యదర్శి అర్జీ అప్పల రాజు, కోస్తాంధ్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వానపల్లి అప్పారావు , మీసాల తాతయ్య , గ్యాస్ శ్రీనివాస్ రావు , శ్రీరాములు , జిల్లా పద్మశాలి సంఘం నాయకులు వానపల్లి నాని, ఇతర నాయకులు ఆమెను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లో పద్మశాలీల కు చెందిన ఏకైక ప్రతినిధిగా ప్రభావతి పద్మశాలి సామాజిక వర్గ యొక్క సమస్యలను లేవనెత్తి పద్మశాలీల అభ్యున్నతికి కృషి చేయగలరనీ అన్నారు. ప్రభావతి అనేక పదవులు అధిరోహించి పద్మశాలీల ఆడపడుచుగా జాతి గౌరవాన్ని పెంపొందించడంలో ఎంతగానో కృషిచేయగలరనీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇండ్లలోనే చవితి పూజలు - సిఐ జి.వి.రమణ

భీమునిపట్నం : వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహలు ఏర్పాటు చేసే మండపాలకు అనుమతి లేదని భీమిలి సి ఐ జీ వి రమణ తెలిపారు.కోవిడ్ నిబందల ప్రకారం ప్రతి ఒక్కరూ ఇండ్ల లోనే పూజ లు చేసుకోవాలని కోరారు.బహిరంగ ప్రదేశాల్లో వినాయక విగ్రహాలు ఎవరైనా పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఫోటోగ్రాఫర్ పై దాడికి నిరసన తెలుపుతూ ర్యాలీ




సబ్బవరం : సబ్బవరం లో రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ పిలుపు మేరకు శ్రీ దుర్గమాంబ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సోమవారం సబ్బవరంలో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రం నుండి నిరసనగా జోడుగుళ్ల వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ రమాదేవికి మరియు హౌస్ ఆఫీసర్ కి వినతిపత్రం సమర్పించారు. ఆ వినతి పత్రంలో అనంతపురం జిల్లాలో ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫోటోగ్రాఫర్ భాషా పై దురుసుగా ప్రవర్తించి దాడి చేశారని ఆరోపించారు. ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ సిబ్బంది దురుసుగా ప్రవర్తించారని, ఫోటో గ్రాఫర్ భాషాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.దేముడు, పి.కిషోర్, ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జిసిసి పనితీరు మెరుగు పడాలి

## ఐటిడిఎ పిఓ రోణంకి గోపాలక్రిష్ణ ఆదేశం



పాడేరు : గిరిజన సహకార సంస్థ అధికారులు పని తీరు మెరుగు పర్చు కోవాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి గోపాలక్రిష్ణ రోణంకి ఆదేశించారు. సోమవారం ఆయన కార్యాలయంలో జి సిసి కార్యక్రమాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకులు విక్రయాలు, గిరిజన ఉత్పత్తులు కొనుగోలు పై ఆరాతీశారు. కాఫీ క్రయ విక్రయాల లక్ష్యాలను అడిగితెలుసుకున్నారు. గిరిజన రైతులకు రుణాలు ఇచ్చి సక్రమంగా రికవరీ చేయాలని ఆదేశించారు. జిసిసి కార్యక్రమాలపై డి.ఎం. పార్వతమ్మ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. పాడేరు డివిజన్ లో ఆరు, చింతపల్లి డివిజన్ లో మూడు సొసైటీలు. ఉన్నాయని చెప్పారు. మంజూరైన పోస్టులు, సిబ్బంది వివరాలు, ఖాళీలు పై నివేదిక సమర్పించాలని పిఓ ఆదేశించారు. జిసిసిని ప్రగతి పథంలో నడిపించి సంస్థను కాపాడుకోవాలని సూచించారు. ఈసమావేశంలో జిసిసి డి.ఎం. కె.పార్వతమ్మ, మేనేజర్లు వై.కృష్ణప్రసాద్, కృపానందం, వెలుగు ఎపిడి మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా కాలుష్యంపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బొద్దపు



పరవాడ : రాంఖీ పార్మా కాలుష్యం నుండి ప్రజలను కాపాడాలి అని కోరుతూ సోమవారం స్పందనలో జిల్లా కలేక్టర్ కు పరవాడ మాజీ జెడ్పటిసి బొద్దపు వెంకటరమణ, రమణమ్మ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ నాయకులు బొద్దపు వెంకట రమణ మాట్లాడుతూ పరవాడ చుట్టుప్రక్కల గ్రామాల్లో ఈ కాలుష్యం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడమే కాకుండా వన్య ప్రాణులు అంతరించిపోతున్నాయని అన్నారు.ఇది ఇలానే సాగితే ప్రజలు జీవితం మనుగడ చాలా కష్టం అని అన్నారు. ఇప్పటికైనా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు స్పందించి తక్షణమే ఈ ఫార్మా కంపెనీల పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి దృష్టికి తెసుకువెళ్తామనీ ఈ సందర్భంగా బొద్దపు వెంకట రమణ మీడియా పరంగా తెలియజేశారు.

## జర్నలిస్ట్ డే సందర్భంగా హుకుంపేట హాస్పిటల్ లో

# రోగులకు రొట్టెలు పాలు పంపిణీ చేసిన విలేకర్ల బృందం





హుకంపేట : జర్నలిస్ట్ డే సందర్భంగా పురస్కరించుకొని మండలం లోని సోమవారం ఉదయం ప్రెస్ క్లబ్ విలేకరులు బృందం అందరూ కలిసి కేక్ కటింగ్ చేసారు అనంతరం రోగులకు వైద్యాధికారిణి శ్యామ్యా చేతుల మీదుగా రొట్టెలు పాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల యూనియన్ నేతలు ఎస్.బాలరాజు, టీ.రమణ మాట్లాడుతూ విలేఖరి వృత్తిని స్వీకరించి సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ అక్రమాలను అన్యాయాలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ, ప్రజలను చైతన్య పరుస్తూ, కష్టాలు,కడగండ్లు, ఎన్ని ఎదురైనా ధైర్యంగా తమ విధులను నిర్వర్తిస్తున్న పాలకులు,అధికారులు మాత్రం ఎవరు విలేకరులను గుర్తించడం లేదని వారు వాపోయారు విలేకరులు కోసం వారి కుటుంబాల కు రక్షణ కరువైందని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా హెల్త్ కార్డులు అక్రిడేషన్లు, వారి పిల్లలకు చదువులకు 50% రాయితీ తదితర సంక్షేమ పథకాలు అందిస్తున్న మంటున్నారు కాని ఇప్పటికీ ఏ విలేఖరికి ఈ పథకాలు అందినట్టు లేదాని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి విలేకర్ల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు వారికి అందే విధంగా ప్రభుత్వాలు చూడాలని వారు అన్నారు ఈకార్యక్రమంలో ట్రెజరర్ కె.కొండబాబు జాయింట్ సెక్రెటరీ. కె.ఆనంద్, లక్ష్మణ్, దాసు, ఉదయ్,మహేష్. లక్ష్మశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్ పై అవగాహన సదస్సు

## ముఖ్య అతిథిగా ఎంపిడిఓ హేమసుందర్‌రావు హాజరు



పరవాడ : జలజీవన్ మిషన్ (జేజేఎమ్ )లో బాగంగా సోమవారము స్థానిక ఏంపిడిఓ కార్యాలయంలో మండలములో గల గ్రామ పంచాయితీ సర్పంచ్ లుకు పంచాయితీ కార్యదర్శిలుకు మరియు ఇంజినేరింగ్ అసిస్టెంట్ లుకు గ్రామ నీరు మరియు పారిశుద్యకమిటి ఏర్పాటు చేయుట మరియు విలేజ్ ఏక్సన్ ప్లాన్ తయారు చేయుట పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎంపిడిఓ హేమసుందర్ రావు హజరైన్నారు. అనంతరము అయన ఇటీవలే నూతనంగా గెలిపోలదిన సర్పంచ్ లుకు జలజీవన్ మిషన్ పై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో....

విశాఖపట్నం నుండి డిపిఎమ్ యు ప్రాజెక్ట్ మేనేజర్ చైతన్య,జిల్లా కోఆర్డ్ నేటర్ పుల్లయ్య, నరేష్ ,ఏమ్ ఐయస్ కన్సల్టెంట్ అనూష, ఇఒ అర్ డి పద్మజ,అర్ డబ్లూయస్ షణ్ముఖ మరియు మండలములో గల సర్పంచ్ లు తథితర్లు పాల్గొన్నారు.

# 35వ వార్డులో కోవిడ్ -19 వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్

## - 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ వేక్సిన్ వేసుకోవాలి
## - 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : మన 35వ వార్డులో మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మన ఉత్తరాంధ్ర అభివృద్ధి సారధి పెద్దలు రాజ్య సభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఆశీస్సులు తో గౌరవ నీయులైన జివియంసి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆదేశాల మేరకు, అలాగే జివియంసి కమిషనర్ జి.సృజన మేడం ఆదేశాల తో సోమవారం అన్ని సచివాలయంలో కోవిడ్-19 వాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ వేక్సిన్ వేసుకోవాలని, మన సీఎం అందరికి అందుబాటు లో వ్యాక్సిన్ తీసుకువచ్చారు. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వ్యాక్సిన్ వేయించుకోవాలని మన కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ రావు చెప్పారు. అలాగే మన 35 వ వార్డులో ఉన్న 204 207 208 సచివాలయాన్ని సందర్శించి వాళ్ల రిజిస్టర్‌ని చెక్ చేశారు. అన్ని సచివాలయానికి మౌలిక సదుపాయాలు ఉన్నాయో లేదో అడిగి మరీ తెలుసుకున్నారు. అక్కడ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం లో సెక్యూరిటీ గార్డు 6గురు కుటుంబ పోషణ ఇబ్బంది గా ఉన్నది అని వారు చెప్పారు. వెంటనే స్పందించిన మన కార్పొరేటర్ ఒక్కొక్కరికి 1500/- రూ విలువ గల నిత్యావసర కిరాణా వస్తువులను మన అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారందరికీ, అలాగే స్టేడియం సిబ్బంది కి రేషన్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను అతి తొందరలో పరిష్కరించే విధంగా హామీ ఇచ్చారు. మన 35వ వార్డ్ కార్పొరేటర్‌కు సచివాలయం స్టేడియం సిబ్బంది, సెక్యూరిటీ గార్డు లు అందరూ ధన్యవాదాలు తెలిపారు.

## పర్యావరణాన్ని అందరూ కాపాడాలి

# మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

## - కేడీపీఎమ్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు తిరుమల శ్రీదేవి



విశాఖపట్నం : పర్యావరణాన్ని అందరూ కాపాడాలని,అందుకు అనుగుణంగా మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని కేడీపీఎమ్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు తిరుమల శ్రీదేవి కోరారు. సోమవారం జీవీఎంసీ కమిషనర్ ఆదేశాలమేరకు చిన వాల్తేరు లోని కేడీపీఎమ్ ఉన్నత పాఠశాల లో మట్టి గణపతి విగ్రహాల తయారీలో పిల్లలు మరియు ఉపాధ్యాయులకు శిక్షణ నిచ్చారు.ఈ సందర్భంగా తిరుమల శ్రీదేవి మాట్లాడుతూ మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి పర్యావరణహిత గణపతిని పూజించాలని నిమజ్జనం కూడా నిర్దేశించిన ప్రాంతాలలో మాత్రమే చేయాలనీ కోరారు.తద్వారా జలచరాలను రక్షించుకోవచ్చన్నారు.ఈ మేరకు విద్యార్థినీ విద్యార్థులతో నినాదాలు చేయించారు.ఈ కార్యక్రమాన్ని సస్టైనబిలిటీ అండ్ రేసైలైన్స్ యూనిట్ మరియు జీవీఎంసీ మరియు ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ సంస్థ ప్రతినిధి రత్నం, ప్రోగ్రామ్ ఆఫీసర్ రవి స్కూలు విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.స్కూలు విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని మట్టి గణపతి విగ్రహాల తయారీలో మెళుకువలు నేర్చుకున్నారు.

# అనకాపల్లిలో బిజేపీ నాయకులు ధర్నా



అనకాపల్లి : హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని బిజెపి నాయకులు ఆరోపించారు. వినాయక చవితి వేడుకలు బహిరంగంగా నిర్వహించవద్దనే ప్రభుత్వ ఆదేశాలను వ్యతిరేకిస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో రహదారిని దిగ్బంధించారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పట్టణ సీఐ భాస్కర్ రావు నేతృత్వంలో పోలీసులు నిరసనకారులను అరెస్టు చేయడంతో ధర్నా ముగిసింది. జిల్లా కార్యదర్శి పరమేశ్వరరావు, యువ మోర్చా అధ్యక్షులు డాక్టర్ గల్లా రాజు, పట్టణ అధ్యక్షులు కర్రీ రామకృష్ణ, బిజెపి నాయకులు కొణతాల అప్పలరాజు, కొండబాబు మాస్టారు, వుడా రమేష్, స్వరూప్, హనుమంతరావు, కాళహస్తి మాస్టారు, నగిశెట్టి గంగ బాబు, తాతారావు, చోడవరం నాయకులు మూర్తి, కరణం నూకు నాయుడు, బొడ్డేడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దిశా చట్టం పై అవగాహన



భీమునిపట్నం : ఎస్ఓఎస్ చిల్డ్రన్ విలేజ్ కుటుంబ బలోపేతం కార్యక్రమంలో భాగంగా భీమిలి పరిసర ప్రాంత మహిళలకు పేరెంటింగ్ స్కిల్ పైన, దిశా చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమిలి సి ఐ జీ వి రమణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ తమ ఫోన్లో దిశా యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పారు దిశ యాప్ వలన మహిళకు రక్షణ ఏర్పడుతుందని మహిళలు ఏదైనా ప్రదేశానికి ఒంటరిగా వెళ్ళినప్పుడు ఎలాంటి భయాలకు గురి కాకుండా ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు యాప్ గురించి మిగిలిన మహిళలకు మిగిలిన మహిళలు కూడా అవగాహన కల్పించాలని కోరారు అంతేకాకుండా ఇటీవల చీటీలు ఉద్యోగాలు అంటూ ప్రకటనలు వస్తున్నాయని చాలా మంది మోస పోతున్నారని చీటీలు ఉద్యోగాల పేరుతో ఎవరు మోసపోవద్దని చెప్పారు ఇటీవల యువత గంజాయి మత్తులో బలవుతున్నారని తల్లి దండ్రులు అలాంటి వారిపై దాడి నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంచార్జ్ కె దుర్గరాజు కో ఆర్డినేటర్ వి సత్యనారాయణ యానిమేటర్లు మహిళలు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మాతృ దేవోభవ.. పితృ దేవోభవ... ఆచార్య దేవోభవ..

మాతృ దేవోభవ.. పితృ దేవోభవ... ఆచార్య దేవోభవ.. అన్నారు పెద్దలు. సమాజంలో తల్లిదండ్రుల తర్వాతి స్థానం ఆచార్యునిదే. నాలుగు గోడల మధ్య ఉన్నత సమాజాన్ని తీర్చిదిద్దే రూపశిల్పి గురువు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి, జ్ఞానమనే వెలుగును ప్రసాదించే చైతన్యశీలి గురువు. 'బండరాతిని శిల్పఖండముగ మలచి/ చెలువమ్ము గూర్చెడు శిల్పి రీతి/ కదలించి వీణ తీగలపైన రాగాలు/ పలికించు సంగీతపరుని భంగి/ జ్ఞానశూన్యపు చీకటి సంకటమ్ము/ గూడుకట్టిన చిన్నారి గుండెలందు/ చదువుదివ్వెలు వెలిగించి చక్కనైన/ తెలివినించు ఉపాధ్యాయకలనెంతు' అంటూ ఉపాధ్యాయుడిని అనేక రూపాలలో వర్ణిస్తారు వేముగంటి నరసింహాచార్యులు ఈ పద్యంలో. సమాజంలో మిగతావారికంటే ఉపాధ్యాయునికి ప్రత్యేకమైన గుర్తింపు వుంది. వాస్తవానికి... రైతు పండిస్తే... కార్మికుడు సంపదను సృష్టిస్తాడు. ఈ క్రమంలో సృజనాత్మకత వెల్లివిరుస్తుంది. అలాగే, సంపద సృష్టికర్తలను సైతం తయారు చేసేవారు ఉపాధ్యాయులు. ఉన్నతమైన విలువలు, ఆదర్శాలు నేర్పుతూ వారిని తయారు చేస్తారు.

జాతీయోద్యమ కాలంలో ఉద్యమాన్ని ముందుండి నడిపిన వారిలో ఉపాధ్యాయులు అనేకమంది వున్నారు. అటువంటి స్ఫూర్తి మళ్లీ దేశానికి కావాలి. ఈ భావన ఉపాధ్యాయుల్లోనూ కలగాలి. దేశానికి ప్రధానమంత్రులు, రాష్ట్రపతులుగా వున్నవారు కూడా గురువు దగ్గర పాఠాలు నేర్చుకున్నవారే. కేవలం పిల్లలకు పాఠాలు చెప్పడం ఒక్కటే కాదు... సమాజాన్ని చైతన్యవంతం చేయడం ద్వారా అనేకమంది యువకులను ఉద్యమాల్లోకి తీసుకొచ్చారు. విద్యా సంస్థలను నెలకొల్పిన కందుకూరి, మహిళలు విద్య నేర్వాలని తొలిసారిగా గుర్తించిన మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ వంటి వారు చదువుతోనే సమానత్వం అని చెప్పారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, స్వేచ్ఛా భావాలు పాదుకొల్పారు. చదువు చెప్పే ఉప్యాధ్యాయుడు సమాజాన్ని ముందుకు నడిపించగలడు. అర్థం చేసుకునే శక్తి, ఆత్మవిశ్వాసం కలిగించగలడు.

నేడు యావత్ ప్రపంచం సంక్షోభంలో కూరుకుపోతోంది. కత్రిమ ప్రచారార్భాటంలో కొట్టుకుపోతూ... సమాజానికి ఏది మంచి? ఏది చెడు? అనేది నిర్ణయించుకునే విచక్షణా శక్తిని కోల్పోతోంది. శతాబ్దాల తరబడి సోదరులుగా కలిసిమెలిసి జీవించిన వారి మధ్య మతం పేరుతో చిచ్చుపెట్టడంతో ఒకరిపై ఒకరు కత్తులు దూసుకునే పరిస్థితికి నెట్టబడింది. ఇప్పుడు ఈ సమాజానికి చికిత్స కావాలి. తన చికిత్సతో ఈ సమాజంలో చైతన్య దీప్తిని వెలిగించగలిగిన వాడు ఉపాధ్యాయుడు.

సమాజంలో తమ పాత్ర ఏమిటో ఉపాధ్యాయులకు అర్థమైతే, మార్పు తీసుకురావడం సులభమౌతుంది. ఒక భగత్‌సింగ్, ఒక మహాత్మా గాంధీ వంటి వారితో పాటు శాస్త్రజ్ఞులు, న్యాయమూర్తులు... వివిధ రంగాలకు చెందిన నిపుణులు తయారయ్యారంటే... వారిపై టీచర్ల ప్రభావం ఎంతోవుంది. కాబట్టి ఉపాధ్యాయులు ప్రజాస్వామ్యం, సమానత్వం, లౌకికతత్వం వంటి ఉన్నతమైన విలువలు తిరిగి నెలకొల్పేలా, ప్రస్తుతం ఈ దేశం ఎదుర్కొంటున్న సవాళ్లు, విచ్చలవిడి కార్పొరేట్ దోపిడీ నుంచి రక్షించుకునేలా సమాజాన్ని సమాయత్తం చేసే శక్తి టీచర్లకు వుంది. జాతీయోద్యమ కాలంలో కదలివచ్చిన యువతరం బ్రిటిష్ వారిని ఎదుర్కోవడంలో ముందుపీఠిన నిలిచారు. మళ్లీ ఈరోజు దేశాన్ని పట్టి పీడిస్తోన్న శక్తులకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు విజ్ఞానజ్యోతులను వెలిగించాలి. నేనేం చేయలేను, మన చేతిలో ఏం లేదు... అనే ఒక నీరస ధోరణిలోకి వెళితే... భారతజాతి జవసత్వాలు ఉడిగిపోతున్నట్టి జాతిగా మిగిలిపోతుంది. సమాజంలో జరుగుతున్న అన్యాయం, అక్రమాలను ఎదిరించే చైతన్యం, పట్టుదలను పెంపొందించి... ఈ జాతిలో తిరిగి జవసత్వాలు నింపి, దిశా నిర్దేశాన్ని, కర్తవ్యాన్ని బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై వుంది. ఉపాధ్యాయులు పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంతో పాటు... ఉత్తమ విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించగలరు.

# కెకె.రాజు ని కలిసిన ఫారెస్ట్ డైరెక్టర్ ...



విశాఖపట్నం : ఇటివలే ఫారెస్ట్ డైరెక్టర్ గా ఎంపికైన గజ్జు వెంకటరెడ్డి విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త మరియు నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె .రాజు ని మర్యాద పుర్వకంగా కలిశారు . ఈమేరకు తన సేవలను గుర్తించి తనకు ఫారెస్ట్ డైరెక్టర్ గా ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్ .జగన్ కు రాజ్య సభ సభ్యులు విజయ్ సాయి రెడ్డికి , నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె .రాజు దన్యవాదాలు తెలియజేసారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను శక్తి వంచన లేకుండా నిర్వహిస్తానని ఈసందర్భంగా గజ్జు వెంకటరెడ్డి అన్నారు. అంతకుముందు కెకె .రాజు ని కలిసిన ఆయన కెకె .రాజు కి పుష్ప గుచ్చాలు ఆందజేసి శాలువాతో సత్కరించారు.

# జర్నలిస్టులు సమస్యలు త్వరలో పరిష్కరిస్తాము

## - అర్హులకు అక్రిడేషన్లు.. ఇళ్ల స్థలాలు..



అమరావతి : జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు . సోమవారం తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలకు సంబంధించి ప్రత్యేకంగా సజ్జల రామకృష్ణారెడ్డి తో పలువురు సమావేశమయ్యారు, ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను, జాతీయ జర్నలిస్టుల సంఘం, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నాయకులంతా సజ్జల రామకృష్ణారెడ్డి కి విపులముగా వివరించారు,, ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం జర్నలిస్టులు అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాల సమస్య,, హెల్త్ ఇన్సూరెన్స్ ,ప్రమాద బీమా పాలసీ వంటి సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీను బాబు వివరించారు. ప్రధాన పత్రికలతో పాటు చిన్న పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన అనేక మంది జర్నలిస్టులు పలు సమస్య లు ఎదుర్కొంటున్నారని సజ్జల దృష్టికి తీసుకు వెళ్ళారు,, అంతేకాకుండా దశాబ్దాల తరబడి ఇళ్ల స్థలాలు సమస్య పరిష్కారం కాకపోవడం పట్ల కూడా జర్నలిస్ట్ లు

తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు శ్రీనుబాబు వివరించారు.. ఇక 1994లో విశాఖలో 23 మంది జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించిన నేటికీ వారికి

ఎన్ఓసి లు జారీ చేయలేదని శ్రీను బాబు తెలియజేశారు..

మరోవైపు 2005 ఆక్రిడేటెడ్ జర్నలిస్టుల సంఘం సుమారు ఐదున్నర కోట్లు ఎన్నో ఏళ్ల క్రితం ప్రభుత్వానికి జమ చేయడం జరిగిందని, అనేక వ్యయ ప్రయాసలకోర్చి సొమ్ము చెల్లించినప్పటికి నేటికీ ప్రభుత్వము ఆయా స్థలాలు సభ్యులకు రిజిస్ట్రేషన్ చేయకపోవడం కూడా తీవ్ర ఆవేదనకు గురిచేస్తుందని శ్రీను బాబు తెలియజేశారు,, విశాఖ అర్బన్ అధ్యక్షులు పి నారాయన్ మాట్లాడుతూ తక్షణమే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, అనేక సంవత్సరాల నుంచి తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సజ్జల రామకృష్ణారెడ్డికి తెలియ జేశారు.. ఆయా అంశాలకు సంబంధించి ప్రభుత్వము దృష్టి సారించాలని ఆయన కోరారు.. వీటిపై సజ్జల సానుకూలం గా స్పందించారు.. త్వరలోనే అన్ని సమస్య లను పరిష్కరిస్తామని సజ్జల హామీ ఇచ్చారు.. చిన్న పత్రికలును ఆదుకుంటా మన్నారు అనంతరము సజ్జల కు శ్రీనుబాబు సింహాద్రి నాథుడు జ్ఞాపిక ను అందచేసి ఘనముగా సత్కరించారు..ఈ సందర్భంగా 13 జిల్లాలు కు చెందిన జర్నలిస్టు సంఘాల నాయకులు.. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలేల్ల అప్పి రెడ్డి.. ఫెడరేషన్ రాష్ట్రఅధ్యక్షులు వెంకటరావు.. ప్రధాన కార్యదర్శి జి.. ఆంజనేయులు. రాష్ట్ర నేతలు పాల్గొన్నారు.. విశాఖ నుంచి జర్నలిస్ట్ సంఘము నాయకులు ఈరోతి ఈశ్వర్ రావు.. బందరు శివప్రసాద్.. జి.శ్రీనివాసరావు.సీతారామ్ మూర్తి, ఆనంద్ రావు.. సాంబ శివరావు.. బొప్పన రమేష్.. బి. ఈశ్వర రావు తదితర బృందం పాల్గొన్నారు..

# కవి సమయం

## 'తెలుగు - వెలుగు'

అందరిని జట్టు కట్టు
అందరిని కట్టు కట్టు
మూకుమ్మడిగ - తెలుగువారంటు
తెలుగుభాష వాడుతుండు
తెలుగుభాష ఫలుకుతుండు
తెలుగుభాష విలువలుంచు
పద్యమైన - గద్యమైన - శతకమైన
కథైన - కవితయైన,
ఎంతో కొంత చదవడం తెలుగువారు సొంతం
కలగ - పులగం ఆంగ్ల పదాలు కలపొద్దు
తెలుగువారింట పుస్తకాలుంటే? సంపదున్నంత.
కొస మెరుగులు వరకు - కోరుకుంటు తెలుగు
ప్రతి కొంప, కొంపకు - అచ్చ తెలుగు తెలుసు
పని పాటులతోను - తెలుగు పాట పాడు - సులువుగ పాటు బాగుచేయు
తెలుగులో మాధుర్యం చిలుకు - బాలలు ఉచ్ఛరణే ముద్దులొలుకు.
విడమరచి తెలుగు ఫలుకు - కలుపుగోరు తెలుపు
భావాలు పుట్ట తెలుగు - తెలుగు భాషకే కలుగు
తెలుగులోనే ఫలుకు - భాష విలువ తెలుపు
ప్రకటనలన్నీ చేయు - తెలుగుభాషలోనే....

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు


# పంచాంగం

| అమావాస్య ఉ.6.25; శు॥ పాడ్యమి రా.తె.5.39; పుబ్బ రా.6.38; వ.రా.1.41ల 3.15. | మంగళవారం 07 -09 -2021 |
|---|---|

**మేషం** : వృత్తి, ఉపాధి పథకాల్లో స్థిరపడతారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. అనుకున్న పని మొదలెట్టే సమయానికి ఆటంకాలు ఎదురవుతాయి. సభ్యత్వాలు, పదవులకు స్వస్తి పలుకుతారు. పెద్దల ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతుంది. వృత్తి వ్యాపారాల్లో మొహమ్మాటాలు తగవు. ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులకు ఒత్తిడి, పనిభారం అధికం. మీ సమర్థత వల్ల అధికారులు, సహోద్యోగులకే లాభిస్తుంది. **వృషభం** : పుణ్యక్షేత్రాలు, కొత్త ప్రదేశాలు సందర్శిస్తారు. రుణాలు, చేబదుళ్లు స్వీకరించవలసి వస్తుంది. మీ సంతానం విద్యా, ఉద్యోగ విషయాలపై శ్రద్ధ అవసరం. మీ సంతానం పొందిన వారే తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తారు. పత్రికా సిబ్బందికి మార్పులు అను కూలిస్తాయి. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. **మిథునం** : మీ శ్రీమతితో ఉల్లాసంగా గడుపుతారు. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. వృత్తుల వారికి గుర్తింపు, ప్రజాసంబంధాలు బలపడతాయి. శ్రమాధిక్యత, వ్యవహారాల్లో ప్రతికూలతలు అధికం. మీ ప్రమేయం లేకున్నా మాటపడ వలసివస్తుంది. జాగ్రత్త వహించండి. సోదరీ సోదరులతో ఆస్తి పంపకాలను ప్రస్తావిస్తారు. **కర్కాటకం** : దంపతుల మధ్య అనురాగ వాత్సల్యాలు పెంపొందుతాయి. పుణ్యకార్యాలకు సహాయమందిస్తారు. నూతన కాంట్రాక్టులు, లీజు గడువు పొడిగింపులకు అనుకూలం. ఆశలొదిలేసుకున్న బాకీలు వసూలు కాగలవు. విశ్రాంతి లోపం, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వ్యాపా రాల్లో ఆశించిన లాభాలు గడిస్తారు. **సింహం** : భాగస్వామిక చర్చల్లో కొత్త అంశాలు చోటు చేసుకుంటాయి. రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌ను అధిగమిస్తారు. గృహ నిర్మాణాలకు ప్లాను ఆమోదంతో పాటు రుణాలు మంజూరు కాగలవు. ప్లీడర్లు, ప్లీడరు గుమాస్తాలకు చికాకులు అధికం. పొగడ్తలు, ప్రలోభాలకు దూరంగా ఉండాలి. స్త్రీల ప్రతిభ చాటుకునే అవకాశం వస్తుంది. **కన్య** : వైద్యరంగాల వారు క్లిష్టమైన శస్త్రచికిత్సలను సమర్థంగా నిర్వహిస్తారు. పెద్దమొత్తం ధన సహాయంలో పునరాలోచన అవసరం. కోర్టు వ్యవహారాలు ఒక కొలిక్కి రాగలవు. ప్రయాణాల లక్ష్యం నెరవేరుతుంది. ఉద్యోగస్తుల ప్రమోషన్‌కు అభ్యంతరా లెదురవుతాయి. **తుల** : వృత్తి వ్యాపారాల్లో ఆటంకాలు, చికాకులు తప్పవు. ఏ పని సక్రమంగా సాగక విసుగు చెందుతారు. యాదృచ్ఛికంగా ఆలయాలను సందర్శిస్తారు. మీ బంధువులను సహాయం అర్థించే బదులు మీరే ప్రత్యామ్నాయం చూసుకోవటం ఉత్తమం. మీ పనులు మందకొడిగా సాగుతాయి. మీ మౌనం వారికి గుణపాఠమవుతుంది. **వృశ్చికం** : కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. పుణ్యక్షేత్రాలు, కొత్త ప్రదేశాలు సందర్శిస్తారు. ప్రయాణాల లక్ష్యం నెరవేరకపోవటంతో నిరుత్సాహానికి గురవుతారు. సిమెంటు స్టాకిస్టులు, వ్యాపారులకు మిశ్రమ ఫలితం. ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం అధిక సమయం వేచి ఉండాల్సి వస్తుంది. **ధనుస్సు** : అగ్రిమెంటు, రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో మెలకువ వహించండి. ఖర్చులు అదుపుకాకపోగామరింత ధన వ్యయం అవుతుంది. మీ శ్రీమతి మీరంటే ప్రత్యేకాభిమానం కలుగుతుంది. సమావేశానికి ఏర్పాట్లు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. **మకరం** : పాత సమస్యలకు చక్కని పరిష్కార మార్గం గోచరిస్తుంది. ప్రేమికుల ఆలోచనలు పెడదారిపట్టే ఆస్కారం ఉంది. సామాజిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉద్యోగస్తుల పదోన్నతికి అధికారులు సిఫార్సు చేస్తారు. కొన్ని విలువైన వస్తువులు అనుకోకుండా కొనుగోలు చేస్తారు. **కుంభం** : రహస్యాన్ని దాచలేని మీ బలహీనత ఇబ్బంది కలిగిస్తుంది. స్త్రీలకు పనివారలతో చికాకులు, శ్రమ అధికం. లక్ష్య సాధనకు విద్యా ర్థులు మరింతగా కృషి చేయాలి. ఉద్యోగస్తులకు ప్రమోషన్, బదిలీ ఉత్తర్వులు అందుతాయి. **మీనం** : ఏజెన్సీలు, లీజు, గడువు పొడిగింపులకు అనుకూలం. విద్యార్థినిల్లో ఏకాగ్రత, స్థిరత్వం నెలకొంటాయి.

# భక్తుల పాలిట పెన్నిధి కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి

## సంకీర్తన



శ్రీఆంజనేయస్వామి భక్తులపాలిట పెన్నిధి. నిత్యం రామ ధ్యానంలో వుండే ఆయనను స్మరిస్తే అన్ని రకాల భూత, ప్రేత, పిశాచ భయాలను పోగొడతాడు. ధ్యానముద్రలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి అవతరించిన క్షేత్రమే హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ఆలయం. వందల ఏళ్ల నుంచి భక్తులను దీవిస్తూ ధ్యానముద్రలో వున్న అంజ నాసుతుని దర్శనాన్ని చేసుకుంటే అన్ని రకాలుగా మంచి ఫలితాలు లభిస్తాయి.

ముఖ్యంగా సంతానం లేనివారు స్వామిని దర్శించి నిండుమనస్సుతో ప్రార్థిస్తే సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతారు.

రెండో ప్రతాపరుద్రునికి దర్శనం..

క్రీ.శ. 1148లో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించే రెండో ప్రతాపరుద్రుడు వేటాడుతూ అలసి ఇక్కడ ఒక రాయిపై విశ్రమిస్తాడు. కాసేపటికి అతనికి పులి గాండ్రింపు శబ్దాలు వినిపించడంతో అప్రమత్తుడై విల్లంబులు ధరించి అక్కడకు వెళుతాడు.

అక్కడ ఏమి కనిపించకపోవడంతో తిరిగి రాయి వద్దకు వస్తాడు. మళ్లీ పులి గాండ్రింపు వినరావడంతో తిరిగి గాలిస్తాడు. అప్పుడు కూడా ఎలాంటి జంతువు కనిపించలేదు. అదే సమయంలో రామశబ్దం రావడంతో చేతులు జోడించి ఆ అదృశ్యమూర్తిని ప్రార్థిస్తాడు. ధ్యానం చేస్తే దర్శనమిస్తానని ఆ మూర్తి స్వరం వినిపిస్తుంది. దీంతో రాజు అక్కడ ఏకాగ్రతతో ధ్యానం చేస్తాడు. కొద్దిసేపటికి ఇక లే నాయనా అంటూ స్వరం వినిపించడంతో రాజు కళ్లు తెరిచి ఆ శబ్దం వచ్చిన చోట వెతకగా ధ్యానాంజ నేయస్వామి విగ్రహం లభ్యమైంది.

పరమానందభరితుడ్కైన రాజు ఆ విగ్రహానికి పూజలు చేసి కోటకు తిరిగి వెళ్లిపోతాడు. ఆ రాత్రి కలలో స్వామివారు అతనికి ప్రత్యక్షమై తనకు ఆలయం నిర్మించమని ఆదేశిస్తారు. స్వామి అనుజ్ఞ ప్రకారం ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. స్వామివారిని అనంతరం కాకతీయ రాజులందరూ ఇష్టదైవంగా పూజించడంతో క్షేత్ర మహిమ అన్ని ప్రాంతాలకు వ్యాపించడంతో భక్తులు వేల సంఖ్యలో స్వామి దర్శనానికి వచ్చేవారు.

స్వామివారే హెచ్చరించారు..

17వ శతాబ్దంలో గోల్కొండ సామ్రాజ్యాన్ని మొగల్ పాలకుడు ఔరంగజేబ్ స్వాధీనం చేసుకున్నాడు. అతని సైన్యంలోని కొందరు ధ్యానాంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు యత్నించారు. అయితే స్వామి దివ్యశక్తితో వారు విజయం సాధించ లేకపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబ్ స్వయంగా దాడికి దిగాడు. ఈ క్రమంలో ఆలయం వద్దకు చేరుకోగా ఆలయం నుంచి పెద్ద స్వరంతో 'మందిర్ తోడ్‌నా హైతో పహలె తుమ్ కరో మన్‌ఘట్'(ఆలయాన్ని ధ్వంసం చేయాలనుకుంటే మనస్సును గట్టిగా చేసుకో) అని పలికింది. దీంతో ఔరంగజేబ్ తనకు కనపడమని కోరగా తాటిచెట్టు కంటే ఎత్తైన రూపం కనిపించడంతో అతను భీతిల్లి వెనుదిరిగాడు. కరో మన్‌ఘట్ అన్న పేరే కర్మన్‌ఘాట్‌గా మారింది.

నిత్యపూజలు

స్వామివారి ఆలయంలో నిత్యపూజలు జరుగు తుంటాయి. రోజూ వందలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు. ఈ ఆలయ ప్రాంగణంలో పలు ఉపాలయాలను నిర్మించారు.

ప్రశాంతమైన వాతా వరణంలో వుండే ఆలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాన్ని దర్శించుకుంటే మనసుకు ప్రశాంతత చేకూరు తుంది. కొత్తగా కొనుగోలు చేసిన మోటార్ వాహనాలకు ఇక్కడ పూజ చేయిం చడం సంప్రదాయం. నిత్యం అనేక వాహనాలకు శకట పూజ జరుగుతుంది.

ఇలా చేరుకోవచ్చు

హైదరాబాద్ నగరంలోని ఇన్నర్ రింగ్‌రోడ్డు సమీపంలో ఆలయం వుంది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్‌ల నుంచి చేరుకోవచ్చు.

మీర్‌పేట్, జిల్లెల్లగూడ, నాదర్‌గుల్, ఆర్.ఎన్.రెడ్డినగర్...తదితర శివారు ప్రాంతాలకు వెళ్లే సిటీ సర్వీసులు కర్మన్‌ఘాట్ మీదుగానే వెళుతాయి.

# సింహాచలేశున్ని దర్శించుకున్న పలువురు ఉన్నతాధికారులు ప్రముఖులు







సింహాచలం: సింహగిరి పై వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం నాడు ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటివ్ ఆఫీసర్ మెంబర్ సెక్రెటరీ ఆఫ్ ఏపీ స్టేట్ బయో డైవర్సిటినళినీ మోహన్ ఐఎఫ్ఎస్ మరియు భారత ప్రభుత్వ వైజాగ్ రీజినల్ లేబర్ కమిషనర్ ఎస్ కే మహంతి రాష్ట్ర ఐటీ అడ్వైసర్ విద్యా సాగర్ రెడ్డి కర్నూల్ లోక్ సభ ఎంపీ డాక్టర్ సింగారి సంజీవ్ కుమార్ ఏపీ అకాడమిక్ కమిటీ మెంబర్ బెనరస్ హిందూ యూనివర్సిటీ క్రిమినాల్జీ ప్రొఫెసర్ త్రిపాఠి పలువురు ప్రముఖులు ఉన్నతాధికారులుదర్శించుకున్నారు సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సాదర స్వాగతం పలుకగాఆలయంలో పూజలు అనంతరం కప్పస్తంబ ఆలింగనం లక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు బేడా మండపంలో వీరికి వైధి కులువేద ఆశీర్వచనం పలుకగా అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# రానున్న మూడు రోజులు భారీగా వర్షాలు కురుస్తాయి

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**- మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళద్దు**
**- జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున**

విశాఖపట్నం : వాయువ్య మరియు పశ్చిమ మధ్య బంగాళా ఖాతం పరిసర ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడిన నేపధ్యంలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున ఒక ప్రకటనలో తెలిపారు. మత్స్యకారులు ఎవ్వరూ సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. భారీ వర్షాలకు ఏమైన సమస్యలు ఏర్పడితే ప్రజలు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయాలన్నారు.

**విశాఖ కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ 1800-425-00002 0891-2590100; 0891-2590102; సబ్ కలెక్టర్, పాడేరు - 08935- 250228; ఆర్.డి.ఓ.విశాఖపట్నం - 0891- 2562977; ఆర్.డి.ఓ. అనకాపల్లి - 08924- 223316; ఆర్.డి.ఓ. నర్సీపట్నం - 08932 -226433.**

# అనంత పద్మనాభుని దర్శించుకున్న ఆళ్ల




అనకాపల్లి : అనకాపల్లి మండలం,కొండకొప్పాక గ్రామంలో శ్రీ ఆనంతపద్మనాభుని ఆలయము నందు సోమవారం ఉదయం వైఎస్ఆర్సిపి అనకాపల్లి పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల.నాగేశ్వరరావు తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని,అలహాబాద్ కుంభమేల నుండి రప్పించినటువంటి నదీ జలాలతో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు దాడి.వీరునాయుడు మాట్లాడుతు సోమవారం మొదలుకొని 21వ తేదీ అనగా మంగళవారం వరకు ప్రతి రోజు ఉదయం మహా కుంభమేల జలాలతో అభిషేకములు నిర్వహించబడతాయి అని చెప్పారు.

ఈ పూజలో పాల్గొను దంపతులు పూజా సామగ్రి తెచ్చుకోవలెను అని,నదీ జలాలు దేవస్థానం వద్ద ఇవ్వడం జరుగుతుందని అన్నారు.భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రీ అనంతపద్మనాబ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# చెట్టుపల్లి గ్రామంలో శ్రీమంతాలు



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : పోషకాహార వారోత్సవాలు భాగంగా సోమవారం చెట్టు పల్లి గ్రామంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. అక్కడికి వచ్చిన లబ్ధిదారులకు గర్భిణీ స్త్రీలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలను పొందే పోషకాహారాన్ని ఏవిధంగా రూపొందించుకోవచ్చు అనే విష యంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రుత్తల వర ప్రసన్న సర్పంచు నాగరత్నం, వార్డు మెంబరు గ్రామ నాయకులు గజాల సూరిబాబు గ్రామ పెద్దలు నానాజీ అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కరోనా కారణం చెప్పి వినాయక చవితి వేడుకలను

# రద్దు చేయడం మంచి పద్ధతి కాదు

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం : కరోనా కారణం చెప్పి వినాయక చవితి వేడుకలను రద్దుచేయడం మంచిపద్ధతి కాదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీలు వందలు, వేల సంఖ్యలో జనాభా సేకరించి సమావేశం లు పెట్టొచ్చు, నాయకుల జయంతి వర్ధంతి వేడు కలు ఘనంగా నిర్వహించవచ్చు. బార్లు తెరిచి ఉండొచ్చు, సినిమా హాళ్లు తెరవచ్చు, షాపింగ్ మాల్స్ ఓపెన్ చేయొచ్చు వీటి కారణంగా రాని కరోనా హిందువులు ప్రధమ పూజాగా భావించే వినాయక చవితి ఉత్సవాలు చేసేటప్పుడు మాత్రమే కరోనా వ్యాప్తి చెందుతుందా. అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురు పూజోత్సవం నాడు జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం వేడుకలు నిర్వహించి ఉత్తమ ఉపాద్యాయుల అవార్డులు ప్రధానం చేయడం ఆనవాయితీ అని అలాంటి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం కుంటి సాకులు చెప్పి రద్దు చేయడం హేయమైన చర్య అని అన్నారు.ఇది ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బ తీయడమేనని గంటా నూకరాజు చెప్పారు. అదేవిధంగా పెళ్లిళ్లకు కండిషన్స్ తో కూడిన అనుమతులు ఇచ్చారని, వినాయక చవితి ఉత్సవాలకు కూడా అలాంటి అనుమతులు ఇస్తే బాగుం డేదని అన్నారు. భారీ ఊరేగింపులు, ఎక్కువమంది జనాలు ఉండేవిధంగా కాకుండా తక్కువ మందితో కార్యక్రమం జరిగేవిధంగా అనుమతులు ఇచ్చి ఉంటే బాగుండేదని అన్నారు. ప్రభు త్వానికి ఆదాయం వచ్చే బార్లుకి, మద్యం షాపులకు, సినిమా హాళ్లకు, షాపింగ్ మాల్స్ కి అనుమతులు ఇచ్చి ఆదాయం రాని వాటికి ఇక్కడ ప్రజల మనోభావాలతో సంబం ధం లేకుండా కార్యక్రమాలను రద్దు చేయడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుసత్వ చర్య అని గంటా నూకరాజు అన్నారు. ఇప్పటికైనా హిందువుల మనోభావాలు దెబ్బతీయకుండా వినాయక చవితి ఉత్సవాలకు కండిషన్స్ తో కూడిన అనుమతులు ఇవ్వాలని అలాకాని పక్షంలో రాజ కీయ పార్టీలు జనాలతో నిర్వహించే కార్య క్రమాలను కూడా రద్దు చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని గంటా నూకరాజు డిమాండ్ చేశారు.

# వినాయక చవితి పండగను జరుపుకునే తీరుతాము

### బీజేపీ హిందూ సంఘాల డిమాండ్



పాడేరు : పాడేరులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపు మేరకు సోమవారం బీజేపీ మరియు ధార్మిక సంఘాల ప్రతినిధులు పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వినాయక విగ్రహాలతో వినూత్న రీతిలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వక పోయిన జిల్లా వ్యాప్తంగా విగ్రహాలు పెడతాం, గణేష్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు,వినాయక చవితి వేడుకలు రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయటం పై బీజేపీ పార్టీ తీవ్రంగా స్పందించింది అని, చవితి వేడుకలు ప్రజలు కేవలం ఇళ్లల్లో మాత్రమే నిర్వహించుకోవలని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు ,ప్రభుత్వం తరుపు న రాష్ట్ర డీజీపీ ఈ ప్రకటన చేసారని, వెంటనే రాష్ట్ర డీజీపీ వైసీపీ కార్యకర్తల వ్యవహరిస్తున్నారని, వెంటనే ఆయన ప్రకటన లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు, కోవిడ్ నిబంధనల తో వినాయక చవితి ఉత్సవాలు జరగకుండా అడ్డుకోవాలని ప్రయత్నిస్తోందని, దీనిని బీజేపీ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని స్పష్టం చేశారు. ప్రతి ఆదివారం చర్చిల్లో ప్రార్ధనలు జరుగుతున్నయని,ఇటివలే మోహర్రం వేడుకలు కూడా నిర్వహించారని, క్రిష్మస్, రంజాన్, బక్రీద్ తదితర పండగల సందర్భం లో ఎలాంటి ప్రకటనలు చెయ్యని రాష్ట్ర ప్రభుత్వం వినాయక చవితి వేడుకలను మాత్రం నిర్వహించరాదని ఆంక్షలు విధించటం ఏమిటని ఆయన ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో ...

అరకు పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ పాంగి రాజారావు, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఆధ్యక్షులు శ్రీ కురుస ఉమామహేశ్వరవు, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కూడా కృష్ణ రావు,,కేంద్ర ఫిలిమ్ సెన్సర్ బోర్డు మెంబెర్ శ్రీ సల్లా రామకృష్ణ,, గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ శ్రీ కురుస రాజరావు,, ఉపధ్యక్షులు వేమన బీజేవైఎం నాయకులు శ్రీ లకే భాస్కర్, మినుములు గోపాల్ పాత్రుడు ,కొండబాబు,, మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర,,ఆనంతయ్య, లక్ష్మణ్,గంగాధరం కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమగిరి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీమంతాలు



**సామూహిక శ్రీమంతాలు చేయిస్తున్న సిడిపిఒ శ్రీ గౌరీ (చింతపల్లి)**

విశాఖపట్నం జిల్లా (చింతపల్లి) : పోషకాహారాన్ని గర్భిణీగా ఉన్నప్పుడు విరివిగా తీసుకోవాలని సిడిపిఓ శ్రీ గౌరి సూచించారు. సోమవారం గ్రామ సర్పంచ్ వరలక్ష్మి ని సాదరంగా కార్యక్రమానికి ఆహ్వానించి ఆమెకు కు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం లబ్ధిదారులకు, అక్కడకు వచ్చిన మహిళలు గర్భిణీ స్త్రీలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఏవిధంగా సేకరించాలనే విషయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఐ సత్యవతి, మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ప్రియాంక, అంగన్వాడీ కార్యకర్తలు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఈక్వల్ ఆపర్చునిటీస్ సెల్ ఆధ్వర్యంలో

### ***సివిల్ సర్వీస్ పరీక్షలపై***

# 9న అవగాహన సదస్సు

ఆంధ్రా యూనివర్శిటీ : ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్, ఏయూలోని ఈక్వల్ ఆపర్చునిటీస్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో సివిల్ సర్వీసు పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ అవగాహన సదస్సును ఈనెల 9వ తేదీన ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు ఏయూ హెచ్ఆర్డిసి కేంద్రంలో సివిల్ సర్వీస్ పరీక్షలపై నిర్వహించే ఆన్లైన్ సదస్సుకు పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు హావచ్చునన్నారు.

ఈ అవగాహన సదస్సుకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తారన్నారు. డిగ్రీ విద్యార్హత కలిగిన విద్యార్థులు ఈ అవగాహన సదస్సును వర్చువల్ విధానంలో వీక్షించే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ లింక్ను క్లిక్ చేసి సదస్సును వీక్షించవచ్చును. ఏపి స్టడీ సర్కిల్ నిర్వహించే ఉచిత శిక్షణ తరగుతలకు ప్రవేశ పరీక్షను ఈ నెల 27వ తేదీన జరుగుతుందన్నారు.

పరీక్షలకు హాజరు కాదలచిన విద్యార్థులు ఈ నెల 12వ తేదీలోగా తమ దరఖాస్తులను జ్ఞాన భూమి పోర్టల్ www.jnan-abhumi.ap.gov.in నందు అప్లోడ్ చేయాలని ఈ సందర్భంగా సూచించారు. దీనికి సంబంధించిన ఇతర వివరాలు, సమాచారం కోసం ఈక్వల్ ఆపర్చునిటీస్ సెల్ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ను సంప్రదించవచ్చునని సూచించారు.

### సత్యదేవుడ్ని దర్శించుకున్న

# ప.గో.జిల్లా కలెక్టర్ కార్తీకేయ మిశ్రా దంపతులు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా దంపతులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు.ఈ కార్య క్రమంలో ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్,ఆర్వై భాస్కర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గెడ్డలో కొట్టుకుపోయిన పాడి కన్నయ్య తండ్రి చిన్నయ్య

అనంతగిరి : అనంతగిరి మండలము గరుగుబిల్లి పంచాయితి పరిధిలో గల పైడిపర్తి గ్రామ కాపురస్తులు పాడి కన్నయ్య తండ్రి చిన్నయ్య ఆదివారం సాయంత్రం సుమారు 5 గంటలు ప్రాంతములో పశువులను మేపుటకు వెళ్ళి తిరిగి వచ్చు చుండాగా కుమ్మరిగెడ్డ వుద్రికి గెడ్డ లో కొట్టుకొని పోయారు. నేటివరకు లభ్యము కాలేదు. వెంకట వరప్రసాద్ తహసీల్దార్ అనంతగిరి వారు పత్రికాముఖంగా తెలియపరిచారు.

## వనదుర్గమ్మవారి ఆలయంలో

# ఘనంగా ప్రత్యంగిరా హెూమం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో అమావాస్య సందర్భంగా క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మవారి ఆలయంలో సోమవారం ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు. దుష్ట శక్తులను రక్షించేది,శత్రువుల భాధల నుండి రక్షణ కొరకు సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హెూమాన్ని లోక శ్రేయస్సు కొరకు,సర్వజనహితం కొరకు దేవస్థానం వారు ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు.ముందుగా విఘ్నేశ్వరుని పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేద మంత్రాలను పారాయణము చేస్తూ హెూమాన్ని చేశారు. అనంతరం వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు నడుమ సుగంధ భరిత ద్రవ్యాలను షోడశోపచార పూజలు చేసి మహా పూర్ణహుతి సమర్పించారు.ఈ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు కోట.శ్రీనివాస్ ఆధ్వర్యంలో చిట్టెం నగేష్, కూచిభట్ల ప్రసాద్ మరియు వేద పండితులు,వైదిక బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏసి రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్ మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది మరియు పరిమిత సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్



భీమునిపట్నం : స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్లకు స్టేషన్ సి.ఐ జి.వి.రమణ కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికి భీమిలీ స్టేషన్ పరిధిలో 19 మంది రౌడీ షీటర్లు ఉన్నారని, వీరు విధిగా స్టేషన్ కి వచ్చి సంతకాలు చేస్తున్నారని...

ఈ కౌన్సెలింగ్ కార్యక్రమం ప్రతి వారం నిర్వహిస్తున్నామని తెలిపారు. దీని వలన వారి ప్రవర్తనలో మార్పు కలిగి మంచి పౌరులుగా మారడానికి దోహద పడుతుందని అన్నారు. ఇటీవల కాలంలో కొత్తగా 8 మంది మీద రౌడీ షీటర్లను నమోదు చేశామని తెలిపారు.

# విశ్రాంత ఆచార్యుల సంఘం

## అధ్యక్షునిగా నాగభూషణం



ఆచార్య నాగభూషణం

ఆంధ్రా యూనివర్శిటీ : ఫెడరేషన్ ఆఫ్ యూనివర్శిటీ రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(ఎఫ్‌యుఆర్‌టిఏఏపి) అధ్యక్షునిగా ఏయూ అర్ధశాస్త్ర విభాగం విశ్రాంత ఆచార్యులు ఇ.నాగభూషణం ఎన్నికయ్యారు. ఇటీవల తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆచార్య నాగభూషణంను ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్య నాగభూషణంను రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల అసోసియేషన్‌ల అధ్యక్షుడు, కార్యదర్శులు ఆచార్య నాగభూషణంకు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఫెడరేషన్ అభివృద్ధికి, విశ్రాంత ఆచార్యులు సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తానని ఆచార్య నాగభూషనం తెలిపారు.

# ఘనంగా శ్రీ సత్యదేవుని జన్మ నక్షత్ర పూజలు



అన్నవరం : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో రత్నగిరి వాసుడైన శ్రీ సత్య దేవుడి జన్మ నక్షత్రం మఖ సందర్భంగా సోమవారం స్వామి,అమ్మవార్లకు జన్మ నక్షత్ర పూజలు నిర్వహించారు.

ముందుగా వేకువజామున రెండు గంటలకు స్వామి వారిని అర్చక స్వాములు సుప్రభాతసేవతో మేలుకొలిపి అభ్యంగ స్నానమాచరింపశారు. అనంతరం పంచామృతాలతో అభిషేకించి స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలను ధరింపజేశారు.అనంతరం ప్రధాన ఆలయంలో మూల వరకు మహన్యాస పూర్వక అభిషేకాలు చేపట్టారు.ఈ సందర్భంగా స్వామి,అమ్మవార్లను ప్రధాన ఆలయాన్ని వివిధ సుగంధభరిత పుష్పాలతో అలంకరించారు.

అనంతరం 9 గంటలకు యాగశాలలో వేద పండితులు,వ్రత పురోహితులు ఆధ్వర్యంలో ఆయుష్య హెూమం మొదలు పెట్టి 11 గంటలకు పూర్ణహుతి గావించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏసి రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్,సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాల తరగతులు అనంతగిరి లోనే నిర్వహించాలి



అనంతగిరి : అరకు లోయ తరలించవద్దని డిమాండ్ చేస్తు అఖిల పక్షం. విద్యార్థులు తలిదండ్రులు డిమాండ్ చేశారు. నాయకులు ఎస్.నాగులు.ఎ.బుజ్జిబాబు స్దానిక ఉపసర్పంచ్ అర్జున్ సుందరావు శంకర్రావు. రంజిత జె సుబ్బారావు. తదితరులు పాల్గొన్నారు.

# ఫాబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం




భీమునిపట్నం : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమిలిలో ఈనాడు వర్మ గా ప్రసిద్ధి పొందిన పొత్తూరి రాజేంద్రప్రసాద్ వర్మ ను ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) ఆధ్వర్యంలో సన్మానించారు. భీమిలిలో సీనియర్ విలేఖరి గానే కాకుండా, ఉపాధ్యాయ వృత్తిని కూడా ఎంతో నిబద్ధతతో నిర్వహిస్తున్న రాజేంద్రప్రసాద్ వర్మ మంచి రచయిత కూడా. గత 3 దశాబ్దాలుగా ఎన్నో కథలు, కథానికలు, నవలలు రచించిన ఆయన ప్రస్తుతం మన భీమిలి కథలు పేరిట మనకు తెలియని ఎన్నో భీమిలి విశేషాలు తెలియచేస్తున్నారు. భీమిలిలో ప్రసిద్ధ గణిత టీచర్ ఎం ఎన్ ఆచారి చేతుల మీదుగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఫాబ్ ప్రతినిధి సూర్య శ్రీనివాస్ ముసునూరి మాట్లాడుతూ తమ కోరికను మన్నించి ఈ సన్మానికి అంగీకరించిన రాజేంద్రప్రసాద్ వర్మకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం ఎన్ ఆచారి మాట్లాడుతూ తన శిష్యుడైన పొత్తూరి రాజేంద్ర ప్రసాద్ వర్మని తన చేతుల మీదుగా సన్మానించడం చాలా ఆనందకరమైన విషయమని అన్నారు. సన్మాన గ్రహీత పొత్తూరి రాజేంద్రప్రసాద్ వర్మ మాట్లాడుతూ సహజంగా తాను ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉంటానని అన్నారు. చిన్నప్పటి నుండే రాయడం అలవాటని, తన రచనలు ఎన్నో పత్రికల్లో ముద్రించబడ్డాయని చెప్పారు. అయితే మన భీమిలి కదలు రాసిన తరువాతే తన గురించి అందరికీ తెలిసిందని అన్నారు. తనను సన్మానించిన గురువు ఎం ఎన్ ఆచారికి పాదాభివందనం చేశారు. ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి కి తన కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఫాబ్ ప్రతినిధులు సన్నీ కాళ్ళ, సూర్యశ్రీనివాస్ ముసునూరి, చుండూరి మూర్తి, దేవానంద్ మరియు భీమిలి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తంబి, కిషోర్ అడిదం, వర్మ, అంజనీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ యువజన విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి

భీమునిపట్నం : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని భీమిలి వై.సి.పి.యువజన విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి నివాళుల ర్పించారు ఈ సందర్భంగా యువజన విభాగం అధ్యక్షులు బింగి హరికిరణ్ రెడ్డి మాట్లాడుతూ నవ నాగరిక సమాజంలో ఆయనో సాధారణ మనిషి అయినా. ఆదిమయుగం నుండీ ఆధునిక శకం దాకా ఆయనే ఋషి జాతి జీవన వికాస మార్గదర్శకుడతడు సమాజ దేవాలయానికి సిసలైన పురోహితుడని అతడు ఉపాధ్యాయుల.సృష్టి స్థితి లయల నిర్దేశకుడనీ, ప్రేమ ఆప్యాతలకు చిహ్నంగా నిలిచే గురువు విద్యార్థుల కలలను నిజం చేసే ప్రత్యక్ష దైవమని అన్నారు.విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త. ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూభారతీయ సంప్రదాయంలో గురువుకు గల ప్రాధాన్యత గణనీయమైనది. గురువు సమక్షంలో నేర్చుకునే విద్య మనిషి జీవితానికి అర్థాన్ని , పరమార్థాన్ని చేకూరుస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి కొంకి వెంకటేష్, యువజన విభాగం కె.సంతోష్,సరగడ అప్పలసూరి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన విభాగం అధ్యక్షుడు శేఖర్ జన్మదిన వేడుకలు

- జన్మదినం సందర్భంగా గడప గడపకు 25 కేజీలు బియ్యం పంపిణీ
- ముఖ్యఅతిథిగా అన్నంరెడ్డి, పైలా హాజరు



పరవాడ : వైసీపీ పరవాడ మండల యువజన విభాగం అధ్యక్షుడు పెదిశెట్టిశేఖర్ జన్మదిన వేడుకులు సోమవారము భరణికం గ్రామంలో గల వైసిపి కార్యాలయంలో అంగరంఘ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి పెందుర్తి ఇంచార్జీ అన్నంరెడ్డి అజయ్ రాజ్, వైసిపీ సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు హజరై కేక్ కట్ చేసి శేఖర్ తినిపించారు. నాయకులు,కార్యకర్తలు పెదిశెట్టీ శేఖర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచారు. శేఖర్ జన్మదినం సందర్భంగా పంచాయితీలో గల ప్రజలు అందరికీ గడపగడపకు 25కేజీలు బియ్యం బస్తాలును అన్నంరెడ్డి అజయ్ రాజ్, పైలశ్రీనువాసురావు చేతులు మీదగా పంపిణీ చేసారు. అనంతరము వక్తులు మాట్లడుతూ పెదిశెట్టీ శేఖర్ సేవలును కొనియాడారు. ఈకార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు, పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, భరణికం సర్పంచ్ పూజ,ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, పి.బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజశేఖర్ , గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్లి అమ్మలు గోపి, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల జూనియర్ అప్పలనాయుడు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కోనరామారావు, వైసీపీ ఎంపిటిసి అభ్యర్థి బంథం నాగేశ్వరావు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, వెన్నలపాలెం ఉపసర్పంచ్ వెన్నల సన్యాశిరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో పోషకాహార మాసోత్సవాలు

## వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గొర్లి గోపి హాజరు



పరవాడ : మండలంలోని గొర్లెవాణిపాలెం అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార మాసోత్సవాలు శనివారం ఏర్పాటు చేసారు. జెఎన్యు ఆర్ ఎం కాలనీలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ గొర్లె అమ్ములు కుమారుడు వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గొర్లి గోపి హాజరై వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు తల్లులకు అందజేసారు .అనంతరము గొర్లిగోపి మాట్లడుతూ పోషకార ప్రాముఖ్యతను తల్లులుకు వివరించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జునరావు ,త్రినాధ రావు, అంగన్వాడి కార్యకర్తలు సిహెచ్ దేవి, బి.రమణీ,విజయలక్ష్మి, వై వి లక్ష్మి, మహిళా సంరక్షకులు యశోద, అగ్రి కల్చర్ అసిస్టెంట్ స్రవంతి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న చేయూత పథకం ద్వారా మహిళలకు జీవనోపాధి

## - పెందుర్తి ఏరియా కోఆర్డినేటర్ రాజేశ్వరి




దేవరాపల్లి : జగనన్న చేయూత పథకం ద్వారా మండలంలోని"462" మంది లబ్ధిదారులకు పాడి పశువుల కొనుగోలు చేసుకోవటానికి ఎంపిక చేసినట్లు పెందుర్తి ఏరియా కోఆర్డినేటర్" ఏ" రాజేశ్వరి తెలిపారు స్థానిక" వెలుగు కార్యాలయంలో సోమవారం మండల మహిళా సమైక్య సర్వసభ్య సమావేశం మండల సమైక్య అధ్యక్షురాలు" అప్పల నరసమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఏరియా కోఆర్డినేటర్" రాజేశ్వరి హాజరు అయ్యారు" ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ చేయూత పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి" వైయస్ జగన్మోహన్ రెడ్డి చేయూత పథకం లో రెండవ సారి లబ్ధి పొందిన వారికి" 50" వేల రూపాయలు రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినందున మండలంలోని లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

# 46వవార్డు లో మెడికల్ హెల్త్ మరియు ఐ క్యాంప్ కార్యక్రమం



తాటిచెట్ల పాలెం : గ్రేటర్ విశాఖ 46 వ వార్డులో ఉచితంగా ప్రజా భారతీయ ఆరోగ్య సంస్థ మెడికల్ అండ్ హెల్త్ మరియు డిస్టిక్ హెల్త్ మెడికల్ ఆఫీస్ ఆధ్వర్యంలో మెడికల్ హెల్త్ మరియు ఐ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమనకి ముఖ్యఅతిథి గా జీవిఎంసి డిప్యూటి మేయర్ కటుమూరి సతీష్ విచ్చేసి దగ్గర వుండి పరిశీలించి అనంతర చేకప్ చేయ్యించుకున్నారు. సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 46 వార్డు లో ప్రజలకు ఉచితంగా ప్రజలకు మెడికల్ క్యాప్ ,బీపి ,షుగర్ ,మరియు కంటికీ సంబందించిన చెకప్ తో పాటు ఉచితంగా స్పెట్స్ ఐ డ్రప్స్ అందిస్తున్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ కుమార్ ,డాక్టర్ లావణ్య మెడికల్ క్యాప్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో సంక్షేమం మూరెడు.. విద్యుత్ బిల్లులు బారెడు : నారా లోకేశ్



అమరావతి: సీఎం జగన్ ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ డిమాండ్ చేశారు. కరెంటు బిల్లు ఎంత వచ్చిందని ప్రజలను అడిగే దమ్ము సీఎం జగన్‌కు ఉందా? అని సవాల్ విసిరారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమన్న హామీలు ఏమయ్యాయని నిలదీశారు. వైకాపా ప్రభుత్వ దోపిడీకీ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని ధ్వజమెత్తారు. విద్యుత్ బిల్లుల సర్దుబాటు పేరుతో ఇప్పటికే రూ.4వేల కోట్లు దోపిడీకి పాల్పడ్డారని.. గత రెండేళ్ల వైకాపా పాలనలో ఐదు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.9,069 కోట్లు దోచేశారని ఆరోపించారు. వైకాపా పాలనలో సంక్షేమం మూరెడు, విద్యుత్ బిల్లులు బారెడుగా ఉన్నాయని మండిపడ్డారు. వివిధ రకాల పేర్లతో ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా ప్రకటించారు. పెంచిన ఛార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# సీఎం జగన్‌ను కలిసిన నటుడు మంచు మనోజ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సినీ హీరో మంచు మనోజ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ విషయాన్ని మనోజ్ ట్విటర్ వేదికగా పంచుకున్నారు. ''సీఎం జగన్‌ను కలవడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. భవిష్యత్తు కోసం ఆయన చేస్తున్న ప్రణాళికలు.. ముందుచూపు, దూరదృష్టి నన్ను బాగా ఆకర్షించాయి. రాష్ట్ర అభివృద్ధి పట్ల మీకున్న దార్శనికతకు ముగ్ధుడినయ్యాను. మంచి చేస్తున్న మీలాంటి వ్యక్తికి దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటున్నా. మీ పరిపాలనకు ఇవే నా శుభాకాంక్షలు '' అని ట్వీట్ చేశారు.

## నేడు శ్రీసూర్యనారాయణ స్వామి వారి హుండి లెక్కింపు

-సహాయ కమీషనర్ వి.హరిసూర్యప్రకాష్ -



శ్రీకాకుళం : అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం హుండీలను నేడు లెక్కించనున్నట్లు సహాయ కమీషనర్ మరియు ఆలయ కార్యనిర్వహణ అధికారి వి.హరిసూర్యప్రకాష్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన జారీచేసారు. సెప్టెంబర్ 7న ఉదయం 09.00గం.లకు దేవాదాయ శాఖ మరియు అనువంశిక ధర్మకర్త, పాలకమండలి సభ్యులు, అర్చకులు, భక్తులు, గ్రామపెద్దలు తదితర 40 మంది సమక్షంలో శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం హుండీలను తెరచి లెక్కించనున్నట్లు ఆయన చెప్పారు.

# చిన్న, మాధ్యమ పత్రికలు ఆన్‌లైన్ నందు నమోదు చేసుకోవాలి

## - సహాయ సంచాలకులు ఎల్.రమేష్



శ్రీకాకుళం : జిల్లాలోని చిన్న పత్రికలు మరియు వార, పక్ష, మాస పత్రికల యాజమాన్యాలు తమ వివరాలను ఆన్ లైన్ నందు నమోదుచేసుకోవాలని సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు ఎల్.రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన జారీచేసారు. కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారి ఆదేశాల మేరకు జిల్లాలో గల చిన్న పత్రికలు, వార, పక్ష, మాస పత్రికలకు జి.ఎస్.టి లేకున్ననూ 6 మాసాల గడువుతో నూతన అక్రిడేషన్ కార్డులను జారీచేయుటకు చర్యలు చేపట్టడమైందని తెలిపారు. అందులో భాగంగా దిన పత్రికలకు ఒక ఎడిటర్, ఒక డెస్క్ జర్నలిస్టునకు., వార, పక్ష, మాసపత్రికలకు ఎడిటర్ లేదా రిపోర్టర్ కు ఒక అక్రిడేషనును జి.ఒ నంబరు 142 అనుసరించి మంజూరు చేయుటకు ఆదేశాలు జారీచేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో గల చిన్న, మాధ్యమ పత్రికలు వారి యొక్క వివరాలను www.ipr.ap.gov.in వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవాలని కోరారు. దినపత్రికలు మూడు మాసాల పత్రికలను, వార, పక్ష, దినపత్రికలు 12 మాసాల పత్రికలను ఆన్ లైన్ లో నమోదు చేసుకుని, హార్డ్ కాపీలను కార్యాలయానికి సమర్పించాలని అన్నారు. సహాయ సంచాలకుల వారి కార్యాలయంలో పత్రికలు, పీరియాడికల్స్ హాజరు విధిగా ఉండాలని, తదనుగుణంగా వారికి కేటాయించబడిన అక్రిడేషన్ల కాలపరిమితి పెంపుదల చేయడం జరుగుతుందని ఆయన ప్రకటనలో స్పష్టం చేసారు. కావున ఇదివరలో అక్రిడిటేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న పాత్రికేయులు వారి వివరాలు సరిపోయినదీ లేనిదీ మరోమారు పరిశీలించుకోవాలని, అలాగే ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేని దిన,వార, పక్ష, మాసపత్రికల యాజమాన్యాలు ఆన్ లైన్ నందు తక్షణమే నమోదుచేసుకోవాలని ఆయన కోరారు. పత్రికలను కార్యాలయంలో ప్రతి రోజు సమర్పించాలని, అవసరమైతే రశీదు కూడా పొందవచ్చని ఆయన సూచించారు.

# బీసీలపై చంద్రబాబు ప్రకటన హాస్యాస్పదంగా ఉంది: సీదిరి అప్పలరాజు



అమరావతి: బీసీల గురించి తెదేపా అధినేత చంద్రబాబు విడుదల చేసిన ప్రకటన హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు ఎద్దేవా చేశారు. ఆయన హయాంలో బీసీలకు కేవలం రూ.1,600 కోట్లు మాత్రమే ఇస్తే.. వైకాపా ప్రభుత్వం రూ.18 వేల కోట్లు కేటాయించిందన్నారు. మరోవైపు మత్స్యకారులందరికీ తెదేపా అన్యాయం చేసిందని.. ముఖం చూపించలేకే చంద్రబాబు మీడియా సమావేశం పెట్టకుండా ప్రకటన జారీ చేశారని విమర్శించారు. జీవో నెంబరు 217పై అపోహలు సృష్టించేందుకు తెదేపా ప్రయత్నిస్తోందని ఆక్షేపించారు. ప్రతి జిల్లాలో ఫిషింగ్ జెట్టీలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు.

చంద్రబాబు హయాంలో కంటే ప్రస్తుతం రాష్ట్రంలో ఆక్వా రంగం మెరుగ్గా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 27,363 చెరువులు ఉంటే.. వంద హెక్టార్లపైన ఉన్న 582 చెరువుల్లో 333 చెరువులను లీజు ప్రాతిపదికన స్థానిక మత్స్యకారులకు అప్పగించామన్నారు. 28 రిజర్వాయర్లలో ఫిషింగ్ లైసెన్సులు జారీ చేశామని తెలిపారు. అలాగే మత్స్యకారుల సహకార సొసైటీకి చెరువులు కేటాయించామన్నారు. ఈ అంశాన్ని కూడా తెదేపా రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. ఎక్కడా అపోహలకు తావులేకుండా లీజులు జారీ చేశామని మంత్రి స్పష్టం చేశారు.


# వైఎస్సార్ చేయూతపై ఏపీ హైకోర్టులో వాదనలు

అమరావతి: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 45-60 ఏళ్ల వయసు మహిళలకు ఆర్థిక సాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వైఎస్సార్ చేయూత పథకంపై సోమవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ (ఏజీ) శ్రీరాం వాదనలు వినిపించారు. వైఎస్సార్ చేయూత అనేది రాష్ట్ర ఆర్థిక విధానం. ఆర్థిక సమర్థతకు సంబంధించిన అంశాల్లో ఒకటి.. ఈ వ్యవహారంలో కోర్టులకు ఉండే పాత్ర పరిమితం అన్నారు శ్రీరాం. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. వరుసగా నాలుగేళ్ల పాటు వాళ్ల చేతికే డబ్బు అందుతుంది. పథకం అమల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టంగా ఉన్నారు. అర్హులైన అందరికీ పథకం అందించాలన్నదే విధానం. ఈ విషయంలో తరతమ బేధం చూపరాదని సీఎం జగన్ స్పష్టం చేశారు అని ఏజీ శ్రీరాం కోర్టుకు తెలిపారు.

# ముఖం మీద సన్నని వెంట్రుకలను తొలగించే ఎగ్ వైట్



చర్మ సంరక్షణ కోసం ఇంట్లో తీసుకొనే జాగ్రత్తలతో చాలా ప్రయోజ నాలున్నాయి. సాధార ణంగా తీసుకొనే ఆహార పానీయాలు ఆరోగ్యంగా ఉండేందుకు, చర్మ సంరక్షణకు సహకరిస్తుంది. ముఖంలో మొటిమలు రాకుండా కాపాడుతుంది. అయితే చర్మ సంరక్షణకు ఒక్క ఆహార పానీయాలతోటే సరిపోదు. ఆహార పానీయాలతోపాటు మరి కొన్ని ఇంటి చిట్కాలను కూడా పాటించినట్లైతే చర్మాన్ని మరింత మెరుగుపరచుకొని ఎప్పుడూ ఫ్రెష్‌గా కనపడ వచ్చు. అలాగే ముఖచర్మం కాంతివంతంగా కనబడే సమ యంలో ఏదో ఒక చిన్న లోపం తెలుస్తూనే ఉంటుంది. మొటిమలు లేకపోయినా దానికి సంబంధించిన నల్లమ చ్చలు, ముఖ చర్మం నల్లగా ఉండటం, లేదా ముఖం తెల్లగా ఉన్నా ముఖం మీద సన్నని వెంట్రుకలు కనిపిస్తూ అంద విహీనంగా కనబడుతుంటాయి. మరి ఈ చిన్న చిన్న లోపాలను ఎలా సరిదిద్దుకోవాలో ముఖాన్ని ఎలా సున్నితంగా ఉండేట్లు చేయాలో చూద్దాం. ముఖం సున్నితంగా.. కాంతివంతంగా, చర్మాన్ని బిగు తుగా ఉంచేందుకు గుడ్డు బాగా పనిచేస్తుంది. ఒక్కసారి గుడ్డును చర్మ సంరక్షణలో ఉపయోగించి, ఫలితమేంటో చూడండి. మరి గుడ్డును ఏవిధంగా ఉపయోగించాలో చూద్దాం. గుడ్డు తెల్లని సొనలో న్యూట్రియట్స్ అధికంగా కలిగి ఉండడంవల్ల చర్మం మెరుస్తుండేలా చేస్తుంది. గుడ్డుతో ఫేస్ ప్యాక్ ఎలా? ఒక మిక్సింగ్ బౌల్ తీసుకుని అందులో గుడ్డులోని తెల్లసొన ఒక చెంచా, ఆలివ్ ఆయిల్ ఒక చెంచా, నిమ్మ రసం ఒక చెంచా వేసి బాగా మిక్స్‌చేసి ముఖానికి, గడ్డం క్రింద, మొత్తం మెడ మీద అప్లై చేయాలి. అరగంట పాటు అలాగే వదిలేస్తే చర్మం బిగుసుకుంటుంది. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. అంతే చర్మం తాజాగా ఉండటమే కాక, బిగుతుగా ఫ్రెష్‌గా కనబడు తుంది. ఈ ఫేస్ ప్యాక్ సాధారణ చర్మతత్వం కలవారి నుండి పొడి చర్మం వారికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. గుడ్డు సొనతో మరో అద్భుతమైన మార్పును తీసుకొచ్చే స్వభావం కలిగి ఉంది. అందమైన ముఖంలో చెవుల దగ్గర, చెంపలమీద, చిన్న గడ్డం మీద కంటికి కనిపించి, కనిపించని వెంట్రుకలు ఉంటాయి. అటువంటి వాటిని పూర్తిగా తొలగిస్తుంది. అందుకోసం ఒక మిక్సింగ్ బౌల్‌లో గుడ్డులోని తెల్లని సొన తీసుకొని, ఒక చెంచా పంచదార, అర చెంచా మొక్కజొన్న పిండి కలిపి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖంలో ఎక్కడెక్కడ సన్న వెంట్రుకలు ఉన్నాయో ఆ ప్రదేశంలో అప్లై చేసి అరగంట తర్వాత స్క్రబ్ చేసి తొలగించి ముఖాన్ని శుభ్రపరచుకుంటే అద్భుతమైన మార్పు కనిపిస్తుంది. దాంతో పాటు ముఖం సున్నితంగా, మృదువుగా కనిపిస్తుంది. ముఖం ప్రకాశవంతంగా కనబడేం దుకు ఇది ఒక ఎవర్ గ్రీన్ బ్యూటీ టిప్. దీన్ని పిల్లలు, పెద్దలు, టీనేజ్ అమ్మాయిలు అందరూ ఉపయోగిం చవచ్చు.




# పేగు క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ఈ ఆహారాలు తినడం తప్పనిసరి



**పెద్ద** ప్రేగును ప్రక్షాళన (శుభ్రం) చేసుకోవడం చాలా ముఖ్యం. ఇది చర్మానికి కూడా మేలు చేస్తుంది. పెద్దప్రేగు శుభ్రపడటం వల్ల శరీరంలోని మలినాలు మరియు విషాలు శరీరం నుండి బయటకు స్రవించ బడుతుంది. దాంతో డిటాక్సిఫికేషన్ వల్ల చర్మం అందం పెరుగుతుంది. పెద్దప్రేగు సరిగా పనిచేయ నట్లైతే మీరు మలబద్ధకం మరియు జీర్ణ మరియు పొట్టకు సంబంధించిన రోగాల భారీన పడేలా చేస్తుంది. కాబట్టి పెద్దపేగు సక్రమంగా పనిచేయా లన్నా.. మలబద్ధకం మరియు జీర్ణ సమస్యలను నివారించాలన్నా ఫైబర్ రిచ్ ఫుడ్స్ బాగా సహాయపడు తాయి. వీటితో పాటు కొన్ని కోలన్ క్లీనింగ్ రిచ్ ఫుడ్స్ ను మీ రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవాలి. పెద్ద పేగులో వచ్చే మలబద్దకం వంటి చాలా సాధారణ సవుస్యలను మంచి ఆహారంతోనే నివారించవచ్చు. పురుషుల్లో లైంగిక సామర్థ్యంను పెంచే ఆహారాలు అంతేకాదు... ఇదే ఆహారంతో పెద్ద పేగుకు వచ్చే తీవ్రమైన సవుస్య అయిన క్యాన్సర్ లాంటి వాటినీ సవుర్థంగా నివారించవచ్చు. పెద్దపేగులో జీర్ణమైన ఆహారం తేలిగ్గా ముందుకు కదిలేందుకు ఉపయోగపడేది ఈ పీచు పదార్థాలే. పొట్టుతో ఉండే గోధుమ, ఓట్స్, మొక్క జొన్న, జొన్న, సజ్జ, రాగి వంటి తృణధాన్యాల్లో, రాజ్మా, శనగలు, పెసలు, సోయాబీన్ వంటి పప్పుధాన్యాల్లో (పల్సెస్), తొక్కతో పాటే తినదగ్గ తాజా పళ్లు, తాజా కూరగాయల్లో ఈ పీచుపదార్థాలు ఎక్కువ. పెద్ద ప్రేగు, జీర్ణాశయంను శుభ్రం చేసే 10 ఉత్తమ హోం రెమెడీస్ వీటితో పాటు కొన్ని కోలన్ క్లీనింగ్ రిచ్ ఫుడ్స్ ను మీ రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవాలి.ఈ ఫుడ్స్ తో పాటు కొన్ని హోం రెమెడీస్ కూడా అనుసరించాలి. కోలన్ శుభ్రపరచడం వల్ల చిన్న ప్రేగులో ఆరోగ్యకర మైన బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది . ఇది ఎనర్జీ ని అందిస్తుంది. కాబట్టి కోలన్ శుభ్రపరచాలనుకుంటే, డాక్టర్ ను సంప్రదించాలి. అంతకు ముందుగా మనం తినాల్సిన హెల్తీ కోలన్ క్లెన్సింగ్ ఫుడ్స్ ...



**గార్లిక్:** వెల్లుల్లి వాసన అంటే పడనివారు చాలా మందే ఉండవచ్చు. అయితే గుండె ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది, అంతే కాదు పెద్దప్రేగు ను శు భ్రపరచేటటువంటి ఆహారాల్లో ఇది ఒకటి.

**తృణధాన్యాలు:** వీటిలో లోక్యాలరీస్, లో కొలెస్ట్రా ల్ కలిగి మరియు సులభంగా జీర్ణ అవ్వడానికి సహా యపడే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.

**గ్రీన్ టీ:** లివర్ ను డిటాక్స్ చేస్తుంది. కాబట్టి గ్రీన్ టీ ని తప్పని సరిగా త్రాగాలి. గ్రీన్ టీ బరువు తగ్గడానికి కూడా బాగా సహాయపడుతుంది.

**గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్:** గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ ఆకుకూరలు కోలన్ (పెద్ద ప్రేగును)శుభ్రం చేయడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. (జీర్ణ కోశాన్ని) శుభ్రంగా ఉంచడానికి సహాయ పడతుంది.

**నిమ్మరసం:** సిట్రస్ పండ్లు, ముఖ్యంగా నిమ్మ కోలన్ (పెద్ద ప్రేగును)శుభ్రం చేయడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాసు లెమన్ జ్యూస్ త్రాగడం వల్ల శరీరాన్ని డిటాక్స్ చేసి మరియు శుభ్రపరుస్తుంది. శరీరంలోని మలినాలను తొలగిస్తుంది.

**ఫ్లాక్స్ సీడ్స్:** ఫ్లాక్సీడ్స్ ల ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ యాంటీఆక్సిడెంట్స్ మరియు నేచురల్ ఫైబర్ అధికంగా ఉంటుంది.

అందువల్ల వీటిని రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం ఒక ఉత్తమ మార్గం. ఫ్లాక్ సీడ్స్ నీటిని గ్రహించి కోలన్ ను విస్తృతపరుస్తుంది. దాంతో టాక్సిన్ మరియు మ్యూకస్‌ను శరీరం నుండి బయటకు నెట్టేస్తుంది. దాంతో పాటు, క్యాన్సర్, గుండె జబ్బులను మరియు డయాబెటిస్ ను నివారిస్తుంది.

**అవొకాడో:** అవొకాడోలో కూడా ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికం. ఇవి కోలన్ ను శుభ్రం చేస్తుంది. మరియు జీర్ణ సమస్యలను నిరోధిస్తుంది.

ఓమేగా 3 ఫ్యాటీ ఆయిల్స్ పెద్ద ప్రేగు గోడకు ఒక లూబ్రికెంట్ వలే పనిచేస్తుంది. అన్ని ఆహారపు అణువులను మరియు వ్యర్థాలను మరియు విషాలను బయటకు విసర్జింపబడుతుంది.

# వర్షాకాలంలో దోమలు వృద్ధిని అరికట్టండి

## - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.సృజన



విశాఖపట్నం : వర్షాకాలంలో దోమలు ఎక్కువగా వృద్ధి చెందే అవకాశం ఉన్నందున ప్రజలందరూ వాటిని నివారించుటకు తగు జాగ్రత్తలు పాటిస్తూ, తద్వారా మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని సోమవారం జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వర్షాకాలంలో వర్షపు నీటి నిల్వలు ఎక్కువగా ఉంటాయన్నారు. మీ ఇంటి పరిసరాలలో, ఆవరణలోగల చిన్నచిన్న గుంతలలో, మీ ఇంటి మేడ పైన, బాల్కనీ, సన్ షేడ్లలో, మొక్కల కుండీలు కింద పళ్లెంలలో, నీటి తొట్టెలలో వర్షపు నీరు నిల్వలు ఉండడం వలన దోమలు ఎక్కువగా వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. అందువలన ప్రజలందరూ వర్షపు నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు.

ప్రతి శుక్రవారం విధిగా ప్రజలందరూ డ్రై డే పాటించాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి తొట్టెలలో, కుండీలలో, ఓవర్ హెడ్ ట్యాంకులలో నీటి నిల్వలను ఖాళీ చేసి, ఆరబెట్టి తాజాగా నింపుకోవాలన్నారు. ప్రతిరోజు ప్రతి ఇంటా జివిఎంసి మలేరియా సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు దోమలు నివారణపై ప్రత్యేకమైన అవగాహన సర్వే జరుపుతున్నారన్నారు. ప్రజలందరూ అవగాహనతో తమ తమ ఇళ్లల్లో, పరిసరాలలో దోమలు వృద్ధి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టి.., సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ, జివిఎంసి సిబ్బందికి సహకరించవలసిందిగా కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దోమల నివారణకు ముందస్తు చర్యలే ప్రధానమని ప్రజలకు కమిషనర్ తెలిపారు.

# ఏపీలోని 4 కళాశాలలకు ఛాత్ర విశ్వకర్మ అవార్డులు

## *అవార్డులందజేసిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్*

న్యూఢిల్లీ: అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ఏటా అందించే 'ఛాత్ర విశ్వకర్మ అవార్డ్ స్టూ డెంట్స్ ప్రాజెక్ట్స్, ఇట్స్ అప్లికేషన్ ఫర్ సొసైటీ' అవా ర్డులు ఏపీలోని నాలుగు కళాశాలల విద్యార్థులకు దక్కాయి. పరిశుభ్రత విభాగంలో దక్షిణ మధ్య వర్సిటీల్లో ఏపీకి చెందిన కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (డీమ్డ్ టు బి యూనివర్సిటీ)కి 'ద క్లీన్, స్మార్ట్ క్యాంపస్ (ఐకేఎస్)'అవార్డు దక్కింది. ఆదివారమిక్కడ నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ విజేతల ప్రతినిధులకు అవార్డు అందజేశారు.

ఏపీలోని సాగి రామకృష్ణంరాజు ఇంజనీరింగ్ కాలేజ్‌కు చెందిన 'శ్రామిక్స్'బృందానికి రీసైక్లింగ్ ఆర్ అప్ స్కిల్లింగ్ ఫర్ ఎ న్యూరింగ్ లైవ్లీహుడ్ విభాగంలో తొలిస్థానం దక్కింది. ఆదిత్య ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మేనేజ్ మెంట్‌కు చెందిన 'ఛాలెంజర్స్' బృందానికి ఐఓటీ -బేస్‌డ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉమెన్ ప్రొటెక్షన్ డివైజ్‌కు 'జెండర్-రెస్పాన్సివ్ మెకానిజం టు కాంబాట్ డొమెస్టిక్ వయెలెన్స్' విభాగంలో రెండోస్థానం దక్కింది.

విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 'బ్లూ లియో' బృందానికి స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ సిస్టంలో మూడో ర్యాంకు దక్కింది. ఆదిశంకర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీకి చెందిన 'షాహుల్'బృందానికి బారియర్స్ ఇన్ యాక్సెసింగ్ అడక్వేట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ విభాగంలో మూడో స్థానం దక్కింది. విశ్వేశ్వరయ్య, డాక్టర్ ప్రీతమ్ సింగ్ బెస్ట్ టీచర్ అవార్డు 2021ను కూడా ప్రదానం చేశారు.

## గీతం వసతిగృహాలలో 'డిజిటల్ చెల్లింపులు'

# 'హంగర్ బాక్స్' ప్రారంభోత్సవం



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి వసతి గృహాలలో ముఖ్యంగా భోజనశాలలలో నగదు రహిత లావాదేవీలకు, తక్షణ సేవలకు అవకాశం కల్పించే విధంగా రూపొందించిన "హంగర్ బాక్స్" కియోస్కలను సోమవారం గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, కార్యదర్శి ఎమ్.భరద్వాజ్ ప్రారంభించారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటంతో పాటు మెస్ బిల్లులలో పారదర్శకత కోసం "హంగర్ బాక్స్" పేరిట రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా విద్యార్థులు నగదు రహిత బిల్లులు చెల్లించవచ్చునని. అలాగే వసతి గృహాలలో ఏర్పాటు చేసిన కియోస్కుల వద్ద టచ్‌స్క్రీన్ ద్వారా తమ వివరాలుతో లాగిన్ అయ్యి మెస్ బిల్లులు చెల్లించే అవకాశం కల్పించామని గీతం హస్పిటాలిటి జనరల్ మేనేజర్ రాజేష్ పాండే తెలిపారు. గీతంలోని ఐటి విభాగం సహకారంతో ఇది పనిచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం ఐటి సేవల డైరక్టర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.




# అధికారులు తమకు అప్పగించిన విధులను జాగ్రత్తగా నిర్వహించాలి

## జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు



విశాఖపట్నం : తేది 15-9-2021 నుండి 23-9-2021 ఇంటర్ మీడియట్ పబ్లిక్ అడ్వాన్సు సప్లమెంటరీ పరీక్షలు (మొదటి మరియు రెండవ సంవత్సరాల) జరగనున్న నేపద్యంలో సంబందిత అధికారులు తమకు అప్పగించిన విధులను జాగ్రత్తగా నిర్వహించాల్సిందిగా జిల్లా జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరంలో ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ననుసరించి కోవిడ్ నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ పరీక్షలను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ విధించాల్సిందిగా పోలీసు అధికారులకు ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంత మండలాలలో సమస్యాత్మక పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందో బస్తు కు ఐ.టి.డి.ఎ., పి ఓ తో మాట్లాడి తగు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్తుసౌకర్యం కల్పించాల్సిందిగా విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. క్లాస్ రూమ్ లలో పర్నీచర్ తదితర మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని డి.ఇ.ఓ, డి.వి.ఇ.ఓ లకు ఆదేశించారు. మరుగుదొడ్లు, శానిటేషన్, నిరంతర నీటి సరఫరా చేయాల్సిందిగా జి.వి.ఎం.సి అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులను తీసుకుని వెళ్లేందుకు ప్రత్యేక ఆర్.టి.సి. బస్సులను నడపాల్సిందిగా ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసరమైన మందుల కిట్ తో ఎ.ఎన్.ఎం ను ఉంచాల్సిందిగా డి.ఎం.హెచ్.ఓ ను ఆదేశించారు. పోస్టల్ డిపార్టుమెంట్ వారు పరీక్షా అనంతరం మెటీరియల్ ను జాగ్రత్తగా డిస్పాచ్ చేయాలన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు రీజనల్ ఇన్ స్పెక్షన్ ఆఫీసరు బి.సుజాత మాట్లాడుతూ ఇంటర్మీడయట్ అడ్వాన్సు సప్లమెంటరీ పరీక్షలు పట్టణ ప్రాంతంలో 80 , గ్రామీణ ప్రాంతంలో 25, ఏజెన్సీ ప్రాంతంలో 11, మొత్తం 116 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో డి.వి.ఇ.ఓ. కె.అప్పలరాము, డి. ఇ.ఓ లింగేశ్వర రెడ్డి, హైపవర్ బెన్నస్వామి, డి.ఇ.సిలు జగన్నాదరావు, భీమ శంఖర్, టి.వి.ఎన్. మూర్తి, జి.వి.ఎం .సి, ఆర్.టి.సి, వైద్య, ఇ.పి.డి.సి.ఎల్, పోస్టల్ మరియు పోలీస్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.

# సీజనల్ వ్యాధులపై అధికారులతో ఆళ్ల నాని సమీక్ష



గుంటూరు: సీజనల్ వ్యాధులపై ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెూం మంత్రి మేకతోటి సుచరిత, ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాలి గిరిధర్, కిలారి రోశయ్య, ఉండవల్లి శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆళ్ల నాని మాట్లాడుతూ.. "ప్రభుత్వం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంది. ఎక్కడైతే డెంగ్యూ, మలేరియా వ్యాధులు ఎక్కువ వస్తున్నాయో.. అక్కడ ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రత్యేకంగా శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలి" అన్నారు. "జ్వరాలకు సంబంధించిన సర్వే చేయాలి. ఏ ప్రాంతంలో అయితే ఎక్కువగా వ్యాధులు నమోదవుతున్నాయో ఆ ప్రాంతంలో జ్వరాలకు సంబంధించిన నిర్ధారణ పరీక్షల శిబిరాలను ఏర్పాటు చేయాలి. ఆ ప్రాంతంలోనే ప్రత్యేకంగా జ్వరాల ట్రీట్మెంట్‌కి సంబంధించిన స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యం అందించాలి" అని ఆళ్ల నాని సూచించారు. "మురికివాడలు, ఏజెన్సీ ప్రాంతాల్లో అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలి.

ఎప్పటికప్పుడు నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి. సీజనల్ వ్యాధులను మానిటరింగ్ చేయడానికి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారి నియమించాం.

ఆరోగ్యశాఖ మున్సిపల్ పంచాయితీ శాఖలకు సంబంధించిన అధికారులు సమన్వయంతో పనిచేయాలి. మందులు అందుబాటులో ఉంచాలి. ఎక్కడైనా ప్రైవేట్ హాస్పిటల్స్‌లో అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం" అని ఆళ్ల నాని తెలిపారు.

# ఏపీలో ఇంటర్ ఆన్‌లైన్ ప్రవేశాలు రద్దు.. హైకోర్టు ఆదేశాలు




అమరావతి: ఆన్‌లైన్ ప్రవేశాలపై ఆంధ్రప్రదేశ్ ఇంటర్ బోర్డు ఇచ్చిన నోటిఫికేషన్‌ను హైకోర్టు రద్దు చేసింది. ఇంటర్ ఆన్‌లైన్ ప్రవేశాలపై ఇవాళ హైకోర్టులో విచారణ జరిగింది. సెంట్రల్ ఆంధ్రా జూనియర్ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. అసోసియేషన్ కార్యదర్శి దేవరపల్లి రమణారెడ్డితో పాటు విద్యార్థులు పిటిషన్ వేశారు. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు వేదుల వెంకటరమణ, బి.ఆదినారాయణరావు, న్యాయవాది నల్లూరి మాధవరావు వాదనలు వినిపించారు. ఆన్‌లైన్ ప్రవేశాలకు నిబంధనలు రూపొందించ లేదని, నిర్వహణ విధానాన్ని ప్రకటించలేదని పిటిషనర్లు కోర్టుకు వివరించారు. గతేడాది పత్రికా ప్రకటన ద్వారా ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొస్తే హైకోర్టు తప్పుపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈసారి కూడా అదే విధంగా పత్రికా ప్రకటన ద్వారా ప్రవేశాల నోటిఫికేషన్‌ను ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, బోర్డు చర్యలు చట్టవిరుద్ధంగా ఉన్నాయని.. నిబంధనలు రూపొందించకుండా ఆన్‌లైన్ ప్రవేశాలు నిర్వహించడానికి వీల్లేదని కోర్టుకు తెలిపారు.

"విద్యార్థులు కొవిడ్ బారిన పడకుండా ఉండేందుకు ఆన్‌లైన్‌లో ప్రవేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇంటర్ బోర్డు చెబుతోంది. భౌతిక ప్రవేశాలకు కొవిడ్ అడ్డంకి అయితే ఈనెల 16 నుంచి ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులకు ప్రత్యక్ష తరగతులు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం ఎలా తీసుకుంది. ఇందు కోసం ప్రభుత్వం విధివిధానాలు రూపొందించాల్సి ఉంటుంది. దీనికి భిన్నంగా ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ విధానంతో కోరుకున్న కళాశాలలో చదువుకునే హక్కును విద్యార్థులు కోల్పోతున్నారు. బోర్డు జారీ చేసిన నోటిఫికేషన్‌ను కొట్టేయాలి" అని పిటిషనర్లు తమ వాదనలు వినిపించారు.

కొవిడ్ నేపథ్యంలో ఆన్‌లైన్‌లో ప్రవేశాలు నిర్వహిస్తున్నామని ఇంటర్ బోర్డు తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. పరీక్ష నిర్వహణ కారణంగా కొవిడ్ సోకి విద్యార్థికి నష్టం జరిగితే ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. కొవిడ్ సమయంలో ప్రవేశాల పేరుతో కళాశాలల చుట్టూ తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ఆన్‌లైన్ ప్రక్రియ చేపట్టామన్నారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం ఇంటర్ బోర్డు నోటిఫికేషన్‌ను కొట్టేసింది. గతంలో మాదిరిగానే ప్రవేశాలు జరపాలని బోర్డును ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది.

# మరణాల శాతం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం

## నెడ్ క్యాప్ చైర్మన్ మరియు ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె.రాజు



విశాఖపట్నం : పోషక ఆహార లోపం వల్ల సంభవిస్తున్న మరణాల శాతం తగ్గించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నెడ్ క్యాప్ చైర్మన్ మరియు ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె. రాజు పెర్కొన్నారు. ఈమేరకు ఐ .సి.డి.ఎస్ అర్భన్ -1 ఆధ్వర్యంలో జీవీఎంసీ 24 వ వార్డు వివేకా నంద కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమంలో ముక్య అతిథిగా కెకె .రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 1 నుండి 30 వ తేదీ వరకు పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తోందన్నారు. గర్భిణీ, బాలింత మహిళలు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే తల్లి బిడ్డలు ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంగనవాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలకు వైఎస్.ఆర్ సంపుర్ణ పోషణ కిట్లను అందించడం జరుతుందన్నారు.

గర్భిణీలు, బాలింతలు వైఎస్.ఆర్ సంపుర్ణ పోషణ కిట్లను సద్వినియోగం చేనుకోవాలన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న మహిళా శిశు సంక్షేమ శాఖ రిజినల్ జాయింట్ డైరెక్టర్ చిన్మయి దేవి మాట్లడుతూ పోషకాహారా లోపం వలన మరణాలు సంబవించడంతో పాటుగా పుట్ట బోవు చిన్నారులు అంగవైకల్యం బారిన పడే ఆవకాశం వుందన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం చిరుధాన్యాలు,ఆకుకూరలు, కాయగూరలు, పాలు, గుడ్లు మొదలైనవి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాగంగా కెకె. రాజు చేతుల మీదుగా గర్భిణీలు, బాలింతలకు వైఎస్. ఆర్ సంపుర్ణ పోషణ కిట్లను పంపిణీ చేసారు. అంతకు ముందు పోషకాహార స్టాల్స్ ను పరిశీలించిన ఆయన గర్భిణీలు, బాలింతలు, స్థానిక మహిళలతో ప్రతజ్ఞ చేయించారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎంసీ 24 వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, కెకె.రాజు చేతుల మీదుగా గర్భిణీలు, బాలింతలకుచీరలు పంపిణీ చేసారు. కార్యక్రమాన్ని ఐ.సి.డి.ఎస్ అర్భన్ -1 సిడిపిఓ రమణికుమారి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అర్భన్ -1 సెక్టార్ -4 సూపర్ వైజర్ శ్రవంతి, గుడ్ల భాస్కరరెడ్డి, బి. రామిరెడ్డి, గుడ్ల అశోక్‌కుమార్‌రెడ్డి, ధర్మ, సీతాకుమారి తదితరులు పెద్ద సంక్యలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com